# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, 25 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ములుగును పురపాలికగా మార్చేందుకు సహకరించాలి

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీ అయిన మంత్రి సీతక్క

**హైదరాబాద్:** ములుగు జిల్లా కేంద్రాన్ని పురపాలికగా మార్చేందుకు సహకరించాలని, దీనికోసం జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లును ఆమోదించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు. మంగళవారం రాజ్‌భవన్‌లో ఆయనను కలిసి – 2వ పేజీలో

## రాజ్యసభ ఎంపీ పదవికి ఆర్.కృష్ణయ్య రాజీనామా



**న్యూఢిల్లీ:** రాజ్యసభ ఎంపీ పదవికి ఆర్.కృష్ణ య్య రాజీనామా చేశారు.కృష్ణయ్య రాజీనా మాను రాజ్యసభ చైర్మన్ ఆమోదించారు. కృష్ణయ్య రాజీనామాతో రాజ్యసభలో ఆయన స్థానం ఖాళీ అయినట్లు రాజ్యసభ సెక్రటేరియట్ మంగళవారం(సెప్టెంబర్24) నోటిఫై చేసింది. బీసీ సంఘం జాతీయ నేతగా ఉన్న ఆర్.కృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ నుంచి వైఎస్ఆర్‌సీపీ పార్టీ తరపున రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు.



# ఇకపై ఎక్కడా ఆక్రమణలు జరగొద్దు

### ఓఆర్ఆర్ లోపల చెరువులు, నాలాల వివరాలు సేకరించాలి.. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను గుర్తించాలి

### సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.. అర్హులైన పేదలకు రెండు పడకగదుల ఇళ్లు లేదా ప్రత్యామ్నాయం చూపించాలి

### దసరాలోపు కేంద్రానికి మెట్రో విస్తరణపై డీపీఆర్.. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్:** హైదరాబాద్ మహానగరంలో అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) లోపల ఉన్న ప్రతి చెరువు, నాలాల్లో ఆక్రమణల వివరాలు సేకరించాలని, అంతటా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను గుర్తించాలని, సంబంధిత పూర్తిస్థాయి నివేదికను ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇకపై ఎక్కడా ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని, అన్ని చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని అన్నారు. ఆక్రమిత చెరువులు, నాలాలతో పాటు మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న అర్హులైన పేదల వివరాలు సేకరించాలని చెప్పారు. ఆయా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి రావద్దని, వారికి రెండు పడకగదుల ఇళ్లు కేటాయించాలని లేదా మరో ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. దసరాలోపు మెట్రో విస్తరణ మార్గానికి సంబంధించి పూర్తిస్థాయి డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలని సూచించారు. ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గానికి సంబంధించి పూర్తిస్థాయి నివేదిక రూపొందించాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పురపాలక ముఖ్య కార్యదర్శి దానకిశోర్, మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడుకోవాలి. ఇకపై చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలి. అదే సమయంలో నిజమైన, అర్హులైన పేదలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి. పాత బస్తీ మెట్రో విస్తరణ పనులను వేగంగా చేపట్టాలి. మెట్రో మార్గాలకు సంబంధించిన భూసేకరణ, ఇతర అడ్డంకులుంటే వాటిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి, పరిష్కరించాలి" అని సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట సహా మెట్రో విస్తరణకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రికి వివరించారు.

# డీఎస్సీ-2008 బీఈడీ అభ్యర్థులకు ఊరట

### కాంట్రాక్టు సర్వీసుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వ నిర్ణయం

### సుమారు 1,300 మందికి ఉపాధ్యాయులుగా లభించనున్న అవకాశం

**హైదరాబాద్:** డీఎస్సీ-2008లో ఉద్యోగాలు పొందని బీఈడీ అభ్యర్థులను ఉమ్మడి జిల్లాలవారీగా కాంట్రాక్టు సర్వీసుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాదాపు 1,300 మంది అభ్యర్థులకు ఈ ఉత్తర్వులతో కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా అవకాశం లభించనుంది. డీ.ఎడ్ విద్యార్హతగల అభ్యర్థులకు ఎస్‌జీటీ పోస్టుల్లో 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2009 జనవరి 29న జారీ చేసిన జీవో%-%28 కారణంగా ఉద్యోగాలు పొందని బీఈడీ అభ్యర్థుల వివరాలను ప్రభుత్వం పాఠశాల విద్య డైరెక్టర్‌ను కోరింది. ఈ మేరకు డీఎస్సీ-2008లో ఎఫెక్ట్ అయిన బీఈడీ అభ్యర్థుల వివరాలను ఉమ్మడి జిల్లాలవారీగా సేకరించి జాబితా రూపొందించినట్లు పాఠశాల విద్య డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. వెరిఫికేషన్ ఫాంలను కూడా రూపొందించి www.rchooedu.tea nfana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. డీఎస్సీ-2008 బీఈడీ అభ్యర్థులు ఈ వెబ్‌సైట్ నుంచి వెరిఫికేషన్ ఫాంలను డౌన్‌లోడ్ చేసుకొని వివరాలు నింపడంతోపాటు కాంట్రాక్టు సేవల్లో పనిచేయడానికి సమ్మతి తెలియజేస్తూ పూర్వ జిల్లా డీఈవోకు సమర్పించాలన్నారు. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 10 వరకు ఉమ్మడి జిల్లా డీఈవో వద్ద సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని తెలిపారు. ఆ తరువాత దరఖాస్తులను అనుమతించబోరని స్పష్టం చేశారు.

# త్రిపుల్ ఆర్‌పై కాంగ్రెస్ మాట తప్పింది

### చౌటుప్పల్ జంక్షన్ రింగు విస్తీర్ణాన్ని పెంచొద్దు

### గతంలో కోమటిరెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలి

### హరీశ్‌రావును కలిసిన త్రిపుల్ ఆర్ బాధితులు



**హైదరాబాద్:** రీజినల్ రింగు రోడ్డు (త్రిపు ల్ ఆర్) భూ సేకరణలో నష్టపోతున్న రైతులు, బాధితులకు న్యాయం చేయాలని మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో వారికి ఇచ్చిన హామీని సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. త్రిపుల్ ఆర్‌తో నష్టపోతున్న రైతులు మంగళవారం హరీశ్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హరీశ్ భరోసా ఇవ్వడంతో పాటు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. 'బాధితులకు న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో సాక్షాత్తూ భువనగిరి సభలో ప్రియాంకాగాంధీ హామీ ఇచ్చారు. త్రిపుల్ ఆర్ ఉత్తరభాగంలో జంక్షన్‌ను 40 కిలోమీటర్లకు బదులు 28 కిలోమీటర్లను పరిగణనలోకి తీసుకోవడంతో చౌటుప్పల్ మున్సిపాలిటీతోపాటు మండలంలోని రైతులు నష్టపోతున్నారు. గతంలో జంక్షన్ రింగును 78 ఎ కరాల్లో ప్రతిపాదించగా, ప్రస్తుతం 184 ఎకరా లకు పెంచడంతో నష్టం పెరుగుతుంది. గతంలో ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రె డ్డి త్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని రాయగిరి, చౌటుప్పల్ రైతులతో కలిసి ధర్నా చేశారు. కానీ ఇప్పు డు పోలీసు బలగాలతో నిర్బంధంగా సర్వే చేసి ఒప్పంద పత్రాల మీద సంతకాలు చేయాలని ఒత్తిడి చేయడం దుర్మార్గం. కాంగ్రెస్ మాట నిలుపుకునేంత వరకు బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. బాధితుల పక్షాన పోరాటం చేస్తాం'అని హరీశ్‌రావు చెప్పారు.

# 16న విచారణకు హాజరుకండి



### 'ఓటుకు కోట్లు'కేసులో సీఎం రేవంత్‌కు నాంపల్లి కోర్టు ఆదేశం

### విచారణకు గైర్హాజరు కావడంపై న్యాయమూర్తి అసహనం

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'ఓటుకు కోట్లు'కేసు విచారణకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గైర్హాజరు కావడంపై నాంపల్లి కోర్టు అసహనం వ్యక్తం చేసింది. తదుపరి విచారణ జరిగే అక్టోబర్ 16న న్యాయస్థానం ఎదుట తప్పకుండా హాజరుకావాలని ఆదేశించింది. ఈ కేసులో మంగళవారం జరిగిన విచారణకు మత్తయ్య ఒక్కరే హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి, వేం కృష్ణ కీర్తన్, ఉదయ్ సింహ, సండ్ర వెంకటవీరయ్య, సెబాస్టియన్ హాజరుకాలేదు. ఒకరోజు విచారణకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ నిందితులు వేసిన పిటిషన్లను కోర్టు అనుమతించింది. అయితే అభియోగాల నమోదుపై విచారణ కోసం వచ్చే నెల 16న మాత్రం హాజరుకావాల్సిందేనని రేవంత్ సహా నిందితులందరికీ స్పష్టం చేసింది.

# అనుమతి లేకుండానే బ్యాంకు గ్యారంటీల విడుదల



**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వ అనుమతి లేకుండానే మేడిగడ్డ బరాజ్‌కు సంబంధించిన రూ.159 కోట్ల బ్యాంకు గ్యారంటీలను నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీకి నీటిపారుదల శాఖ మహదేవ్‌పూర్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్ తిరుపతిరావు విడుదల చేశారు. శాఖ ఉన్నతాధికారులకు కూడా ఆయన సమాచారం ఇవ్వలేదు. కాళేశ్వరం ప్రాజెక్టుల్లోని బరాజ్‌ల నిర్మాణంపై విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్‌కు నీటిపారుదల శాఖ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ అజ్మల్‌ఖాన్ ఈ విషయాన్ని తెలియజేశారు. మంగళవారం కమిషన్ నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్‌లో ఆయన పాల్గొన్నారు. బ్యాంకు గ్యారంటీలు విడుదల చేసే ముందు నిర్మాణ సంస్థ నుంచి అండర్‌టేకింగ్ తీసుకున్నా రా? అని కమిషన్ ప్రశ్నించగా, ఈ విషయంలో నీటిపారుదల శాఖ ప్రధాన కార్యాలయం వద్ద ఎలాంటి సమాచారం లేదని బదులిచ్చారు.


- తాను విధుల్లో చేరకముందే మేడిగడ్డ బరాజ్ పూర్తయిందని మాజీ డిప్యూటీ ఎస్ఈ ఎస్.సత్యనారాయణ కమిషన్‌కు తెలిపారు. 2022 జూలైలో బరాజ్‌లకు భారీ వరదలు రావడంతో అప్రాన్, సీసీ బ్లాకులు కొట్టుకుపోయాయని ఎస్ఈగా పనిచేసిన కరుణాకర్ చెప్పారు. మరమ్మతులు చేయాలని నిర్మాణ సంస్థలకు లేఖలు రాశామన్నారు. బరాజ్‌ల నిర్మాణం తర్వా త రెండేళ్ల పాటు డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ అమల్లో ఉంటుందని, మూడేళ్ల పాటు నిర్వహణను ఆ సంస్థలే చూడాల్సి ఉంటుందన్నారు.
- బరాజ్‌లు డ్యామేజీకి కారణం ఏమిటని కమిషన్ ప్రశ్నించగా, మోడల్ స్టడీస్‌లో బరాజ్‌లకు వరద ప్రవాహ వేగాన్ని అంచనా వేయలేకపోయారని, ప్రతీ సెకనుకు 4.35 మీటర్ల వేగంతో వరద వ స్తుందని అంచనా వేయగా, 12-14 మీటర్ల వేగంతో వచ్చిందని చెన్నూరు ఈఈ-2 బి.విష్ణుప్ర సాద్ బదులిచ్చారు. బరాజ్‌లలో సీపేజీని గుర్తించి 2019 డిసెంబర్ 16న సెంట్రల్ పవర్ రీసెర్చ్ స్టేషన్‌కు లేఖ రాయగా, 2020 డిసెంబర్ 22న ఆ సంస్థ ప్రతినిధులు అధ్యయనం కోసం అయ్యే అంచనాలను అందించారని బదులిచ్చారు.

# ఎంబీబీఎస్ కౌన్సెలింగ్ షురూ

### కన్వీనర్ కోటా జాబితా విడుదల

### 5 గంటల్లోపు అభ్యంతరాల స్వీకరణ

### గురువారం వెబ్ ఆప్షన్లకు అవకాశం



**హైదరాబాద్:** రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాలకు కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. గురువారం నుంచి మొదటి రౌండ్ అడ్మిషన్లకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు మంగళవారం కన్వీనర్ కోటా సీట్ల కోసం దరఖాస్తు చేసుకున్న 16,679 మంది విద్యార్థుల ప్రాథమిక మెరిట్ జాబితాను కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం విడుదల చేసింది. జాబితాపై అభ్యంతరాలుంటే బుధవారం సాయంత్రం ఐదు గంటల్లోపు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ద్వారా తెలియజేయాలని

# ఓట్లేయలేదనే కూల్చివేతలు..

- బీఆర్ఎస్ కన్‌స్ట్రక్షన్ చేస్తే రేవంత్‌రెడ్డిది డిస్ట్రక్షన్
- నిరుపేదలపై కాంగ్రెస్ సర్కారు ప్రతాపం
- తిరుపతిరెడ్డికి ఇచ్చినట్టు గరీబోళ్లకు టైమ్ ఇయ్యలే
- దమ్ముంటే మీ నేతల ఫామ్‌హౌస్‌లను కూల్చండి
- అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోండి
- పేదలకు బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుంది
- రేవంత్‌రెడ్డి కుటుంబం రాష్ట్రాన్ని పంచుకున్నది
- బీఆర్ఎస్ కన్‌స్ట్రక్షన్ చేస్తే రేవంత్‌రెడ్డిది డిస్ట్రక్షన్
- మాదాపూర్‌లో తిరుపతిరెడ్డి కమీషన్ల దుకాణం
- శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 24:** హైడ్రా పేరుతో పేదల బతుకులను రోడ్డున పడేస్తున్నారని, పేదోళ్ల గూడు కూల్చుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. గరీబోళ్లకు ఒక న్యాయం, సీఎం అన్న తిరుపతిరెడ్డికి మరో న్యాయమా? అని ప్రశ్నించారు. పేదల ఇండ్లను కూల్చేస్తామంటే బీఆర్ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. వారికి అండగా ఉంటామని తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన శేరిలింగంపల్లి పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని పంచుకొని దోచుకుంటున్నదని ఆరోపించారు. మాదాపూర్‌లో తిరుపతిరెడ్డి దుకాణం తెరిచాడని గతంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అన్నారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వలేదనే ఆటోడ్రైవర్లు, బస్తీవాసులు, పేదలపై సీఎం పగబట్టాడని విమర్శించారు. బీఆర్ఎస్ వాళ్లు అడుగుతున్నారని తిరుపతిరెడ్డికి – మిగతా 2వ పేజీలో

# 16న విచారణకు హాజరుకండి

మొదటి పేజీ తరువాయి

ఏసీబీ, ఈడీ విచారణలతో.. 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌ను టీడీపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలంటూ రూ.కోట్లు ఆశచూపిన ఆరోపణలపై నాటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. స్టీఫెన్‌సన్ ఇంట్లో రేవంత్ డబ్బు సంచులతో ఉన్న వీడియోలు అప్పట్లో తీవ్ర సంచలనంగా మారాయి. ఈ కేసులో రేవంత్ జైలుకు వెళ్లి, తర్వాత బెయిల్‌పై బయటికి వచ్చారు. రేవంత్‌ను అదుపులోకి తీసుకునే సమయంలో ఆయన వద్ద రూ.50 లక్షల నగదును ఏసీబీ స్వాధీనం చేసుకుంది. ఈ నగదు అక్రమ మార్గాల్లో వచ్చిందన్న ఏసీబీ ఆరోపణలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా కేసు నమోదు చేసింది. ఏసీబీ, ఈడీ రెండు విచారణలు సుదీర్ఘంగా కొనసాగుతున్నాయి. ఈ వ్యవహారంలో నిందితులు మంగళవారం విచారణకు గైర్హాజరవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం.. తదుపరి విచారణకు హాజరు కా వాలని రేవంత్‌తో పాటు సెబాస్టియన్, ఉదయ్ సింహ, మత్తయ్య జెరూసలేం, సండ్ర వెంకట వీరయ్య, వేం కృష్ణ కీర్తన్‌లను ఆదేశించింది.

# ఎంబీబీఎస్ కౌన్సెలింగ్ షురూ

మొదటి పేజీ తరువాయి

వర్సిటీ వైస్ ఛాన్సలర్ బి.కరుణాకర్‌రెడ్డి తెలిపారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం గురువారం తుది మెరిట్ జాబితాను విడుదల చేసి, అదేరోజు వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు. ఈమేరకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని సూచించారు. గత ఏడాదికి సంబంధించిన సీట్ల కేటాయింపు వివరాలు వైద్య కళాశాలల వారీగా వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**స్థానికతపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు...**

ఈ ఏడాది ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కోసం దరఖాస్తు చేసుకునే వారిలో... ఇంటర్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితే మాత్రమే స్థానికులుగా గుర్తించేలా జారీ చేసిన జీవో 33పై కొందరు హైకోర్టును ఆశ్రయించారు. దాంతో స్థానికతకు సంబంధించిన మార్గదర్శకాలను కొత్తగా రూపొందించాలని హైకోర్టు ఆదేశించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు గత శుక్రవారం కౌన్సెలింగ్ ప్రక్రియకు అనుమతిస్తూ, కోర్టును ఆశ్రయించిన 135 మంది విద్యార్థులకు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ఆదేశించింది. హైకోర్టు ఉత్తర్వులను సైతం పరిగణనలోకి తీసుకోవాలంది. సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయశాఖ సమీక్ష, సూచనల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కౌన్సెలింగ్‌కు అనుమతించింది. కోర్టును ఆశ్రయించిన 135 మంది విద్యార్థుల మెరిట్ జాబితాను ప్రత్యేకంగా విడుదల చేసింది.

**మొత్తం 8,900 ఎంబీబీఎస్ సీట్లు**

రాష్ట్రంలోని 34 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. వాటిలో 15% సీట్లు ఆలిండియా కోటాలో భర్తీ అవుతాయి. మిగిలిన అన్ని సీట్లు రాష్ట్ర విద్యార్థులకు కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంటాయి. ప్రైవేటు కళాశాలల్లో మరో 4,810 సీట్లు ఉన్నాయి. వీటిలో సగం కన్వీనర్ కోటాలో భర్తీ అవుతాయి. మిగిలినవి బీ, సీ కేటగిరీ సీట్లుగా అందుబాటులో ఉంటాయి.

# ములుగును పురపాలికగా మార్చేందుకు సహకరించాలి



మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ములుగును పురపాలికగా మారుస్తూ 2022లో గత భారాస ప్రభుత్వం శాసనసభలో బిల్లును ఆమోదించిందని, అప్పటి గవర్నర్ తమిళిసై దీనికి ఆమోదం తెలపకుండా రాష్ట్రపతి భవన్‌కు పంపించారని చెప్పారు. దానిని ఆమోదించేలా చొరవ చూపాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా జైనూర్‌లో ఇరువర్గాల మధ్య సఖ్యత కుదిర్చేలా జరుగుతున్న ప్రయత్నాలను మంత్రి వివరించారు.

# 633 ఫార్మసిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్

### వచ్చే నెల 5వ తేదీ నుంచి 21 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ

### నవంబర్ 30న పరీక్ష.. మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు కార్యదర్శివెల్లడి

**హైదరాబాద్:** వైద్యారోగ్యశాఖలో 633 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్%-%2 పోస్టుల భర్తీ కోసం 'మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు'మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. బోర్డు సభ్య కార్యదర్శి గోపీకాంత్‌రెడ్డి దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. అభ్యర్థులు అక్టోబర్ ఐదో తేదీ నుంచి 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులో ఏవైనా పొరపాట్లు ఉంటే మార్చుకునేందుకు 23, 24వ తేదీల్లో అవకాశం ఉంటుందని వివరించారు. నవంబర్ 30న కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో పరీక్ష ఉంటుందని వెల్లడించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు.

**నోటిఫికేషన్‌లోని కీలక అంశాలు,వివరాలివీ..**

- మొత్తం 633 పోస్టులు ఉండగా.. అందులో 446 ప్రజారోగ్య సంచాలకులు, వైద్య విద్యా సంచాలకుల (డీఎంఈ) విభాగంలో ఉన్నాయి. మరో 185 తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో, ఇంకో 2 హైదరాబాద్ ఎంఎన్‌జే ఆస్పత్రిలో ఉన్నాయి. జోన్ల వారీగా చూస్తే.. జోన్-1లో 79, జోన్-2లో 53, జోన్-3లో 86, జోన్%-%4లో 98, జోన్%-%5లో 73, జోన్%-6లో 154, జోన్-7లో 88 పోస్టులు.
- ఈ పోస్టులకు పేస్కేల్ రూ.31,040 నుంచి రూ.92,050 మధ్య ఉంటుంది.
- రాష్ట్రవ్యాప్తంగా 13 ప్రాంతాలు.. హైదరాబాద్, నల్లగొండ, కోదాడ, ఖమ్మం, కొత్తగూడెం, సత్తుపల్లి, కరీంనగర్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, నర్సంపేటలలో పరీక్షా కేంద్రాలు ఉంటాయి.
- ఫలితాల అనంతరం మెరిట్ జాబితాను బోర్డు వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు.
- అభ్యర్థులు డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఫార్మా డీ పూర్తి చేసి ఉండాలి. తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో తప్పక రిజిస్ట్రేషన్ చేసి ఉండాలి.
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిజేసే వారికి వెయిటేజీ ఉంటుంది. వారు అనుభవ పూర్వక ధ్రువీకరణపత్రం సమర్పించాలి.
- అభ్యర్థుల వయసు ఈ ఏడాది జూలై 1 నాటికి 46 సంవత్సరాలకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు.. దివ్యాంగులకు పదేళ్ల సడలింపు,ఎన్‌సీసీ, ఎక్స్ సర్వీస్‌మన్లకు మూడేళ్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు (ఆర్టీసీ, మున్సిపల్ ఉద్యోగులు అనర్హులు) ఐదేళ్ల సడలింపునిచ్చారు. రాత పరీక్షకు 80 మార్కులు ఉంటాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేసినవారికి వెయిటేజీ కింద 20 పాయింట్స్ కేటాయిస్తారు. ఇందులో గిరిజన ప్రాంతాల్లో పనిచేసిన ప్రతి ఆరు మాసాలకు 2.5 పాయింట్ల చొప్పున, గిరిజనేతర ప్రాంతాల్లో అయితే ప్రతీ ఆరు నెలలకు 2 పాయింట్ల చొప్పున కేటాయిస్తారు.

# ఓట్లేయలేదనే కూల్చివేతలు..

మొదటి పేజీ తరువాయి

ఒక నోటీసు ఇచ్చినట్టు డ్రామా ఆడి స్టే తెచ్చుకునేటట్టు చేశారని పేర్కొన్నారు. కానీ, గరీబోళ్ల సామాన్లు, పుస్తకాలు తీసుకుంటామంటే మాత్రం వారికి సమయం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ కన్‌స్ట్రక్షన్ చేస్తే ఈయన (రేవంత్‌రెడ్డి) డిస్ట్రక్షన్ చేస్తున్నాడని విమర్శించారు. తాము డబుల్ బెడ్రూంలు, ఫ్లై ఓవర్లు, ఎస్టీపీలు కడితే ముఖ్యమంత్రి 9 నెలల్లో బెదిరింపులు, కూలగొట్టుడు, బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని మండిపడ్డారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ. 12వేల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేశామని గుర్తుచేశారు.

**అనుమతులు ఇచ్చిన వారిపై కేసులు పెట్టాలి**

సినీ నటుడు నాగార్జునకు సంబంధించిన నిర్మాణాన్ని కూల్చివేయడం మంచిదే కానీ, దానికి అనుమతులు ఇచ్చినదెవరని కేటీఆర్ ప్రశ్నించారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వమే దానికి అనుమతులు ఇచ్చిందని తెలిపారు. అనుమతి ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో చెరువులను మాయం చేసింది కాంగ్రెస్ కాదా? అని ప్రశ్నించారు. ఆక్రమణలను బీఆర్ఎస్ ప్రోత్సహించిందంటూ తప్పుడు ప్రచారం చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి దమ్ముంటే ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న పట్నం మహేందర్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీల ఇండ్లు, ఫామ్‌హౌస్‌లు కూలగొట్టాలని సవాలు విసిరారు. పేదలకు అండగా ఉండేందుకు త్వరలోనే హైదరాబాద్ ఎమ్మెల్యేలతో మీటింగ్ పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటింటికీ తిరిగి వారి కాళ్లు పట్టుకుని పార్టీలో చేర్చుకున్న సన్నాసి ఎవరో శ్రీధర్‌బాబు చెప్పాలి. కాంగ్రెస్‌లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయింది. హైకోర్టు తీర్పుతో వారి గుండెల్లో దడ మొదలైంది. హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వలేదనే ఆటోడ్రైవర్లు, బస్తీవాసులు, పేదలపై సీఎం పగబట్టి ఇండ్లు కూల్చేస్తున్నడు.

**తిరుపతిరెడ్డీ.. ఆ కిటుకేందో పేదలకు చెప్పు**

'అనుముల తిరుపతిరెడ్డి గారు.. ఎల్‌కేజీ చదివే వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా హైడ్రా ఇవ్వలేదు. 50 ఏండ్ల కస్తూరిబాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయింది. 72 గంటల క్రితమే కొన్న ఇల్లు నేలమట్టమైంది. వారం ముందు గృహ ప్రవేశం చేసుకున్న ఇల్లు అన్ని కాగితాలు ఉన్నా పేక మేడలా కూలింది. తిరుపతిరెడ్డి గారు.. క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తే లేదన్న హైడ్రా మీ విషయంలో నోరు మెదపలేదు. వాల్టా అనుకుంటా.. ఏకంగా మీకు 30 రోజుల టైం ఇచ్చింది. కోర్టులో స్టే సంపాదించుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనేమో! మీ సోదరుడి బుల్డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పండి! నాకు తెలిసి అతీతశక్తి మీకేదైనా ఉందా? లేక ఏదైనా రహస్య ఆయుధాన్ని కలిగి ఉన్నారా అనుముల తిరుపతిరెడ్డి గారు! మీకు ఉన్న అతీంద్రియ శక్తుల గురించి పేదలకు కూడా చెప్పండి.

**పేదవాళ్లకు ఎవరూ అండగా లేరని వారిపై దౌర్జన్యం చేస్తారా? ఆ పేదలే దిక్కులేక నాలాలపై ఇండ్లు కట్టుకుంటారు. మానవత్వం ఉన్న ప్రభుత్వమైతే తొలుత వారికి నోటీసులు ఇవ్వాలి. లేదంటే వారికి వేరే చోట ఇండ్లు ఇవ్వాలి. తెలంగాణలో శిఖం పట్టాలు, ఏక్ ఫస్లా పట్టాలు ఉంటాయి. హైదరాబాద్ పరిధిలో మేం లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిచ్చినం. అందులో 40 వేల ఇండ్లు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే హైడ్రా బాధిత పేదలకు వాటిని ఇవ్వాలి.**

# సాగర్ ఎడమ కాల్వ పరిధిలో నేడు పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**1,800 మంది లస్కర్లను నియమించనున్నట్లు వెల్లడి**

**నడిగూడెం, కూసుమంచి:** ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో ఇటీవలి వర్షాలు, వరదలకు దెబ్బతిన్న సాగర్ ఎడమ కాల్వ మరమ్మతు పనులను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు మంగళవారం వేర్వేరుగా పరిశీలించారు. సాగర్ ఎడమ కాల్వ పరిధిలో ఉమ్మడి నల్గొండ, ఖమ్మం జిల్లాల్లోని అన్ని మేజర్ కాల్వలకు బుధవారం పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయనున్నట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగితరామచంద్రాపురం వద్ద ఎడమ కాల్వకు గండిపడిన ప్రదేశంలో చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. భారీ వర్షం, వరదల వల్ల కాల్వకు పలుచోట్ల గండ్లు పడటంతో యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టామని మంత్రి తెలిపారు. ఆయకట్టు పరిధిలోని రైతులకు నష్టం వాటిల్లకుండా కాల్వలకు నీరు విడుదల చేస్తున్నామన్నారు. గురువారం నీటిపారుదల శాఖలో 1,800 మంది లస్కర్లను నియమించనున్నట్లు చెప్పారు. కాగితరామచంద్రాపురం పరిధిలో సాగునీరు అందడం లేదని రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రంగుల వారధి సమీపంలో జరుగుతున్న మరమ్మతు పనుల గురించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఉత్తమ్ ఫోన్‌లో మాట్లాడారు.

**మరమ్మతుల్లో జాప్యంపై ఉత్తమ్ ఆగ్రహం..**

ఖమ్మం జిల్లా పరిధిలో పాలేరు జలాశయానికి ఎగువన నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాల్వ అక్విడక్ట్‌కు (133.5 కి.మీ వద్ద) పడిన గండి పూడ్చివేత పనుల్లో జాప్యం జరుగుతోందని రైతులు ఫిర్యాదు చేయడంతో పనులను ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. అక్విడక్ట్ వద్ద నీటి ప్రవాహ ఉద్ధృతికి రాతిగోడ కూలిపోగా ఆ స్థానంలో కాంక్రీటు గోడ నిర్మిస్తున్నారు. ఈ పనుల్లో ఎందుకు జాప్యం జరుగుతోందని జలవనరుల శాఖ సీఈ విద్యాసాగర్‌పై ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ జరిగిన నష్టాన్ని, చేపట్టిన పనుల వివరాలను అధికారి వివరించగా.. మంత్రి సంతృప్తి చెందలేదు. 'మీపై ఎందుకు చర్యలు తీసుకోవద్ద'ని ప్రశ్నించారు. బుధవారంలోగా పూర్తి చేయించాలని సీఈని ఆదేశించారు. మంత్రితోపాటు కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, సీఈ రమేశ్‌బాబు పాల్గొన్నారు.





**నీటి విడుదలలో జాప్యానికి చింతిస్తున్నా: పొంగులేటి**

ఖమ్మం జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతులకు నీటి విడుదలలో ఆలస్యానికి.. రైతుగా చింతిస్తున్నానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండలం పాలేరు సమీపంలో వరదలకు దెబ్బతిన్న సాగర్ ఎడమ కాల్వ యూటీని తొలగించి, కట్ట గండ్లను పూడ్చిన అనంతరం అధికారులు మంగళవారం ఉదయం నీటిని విడుదల చేశారు. గండి పూడ్చిన ప్రదేశంలో నీటి ప్రవాహాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అండర్ టన్నెల్ కట్టడం గోడలు కూలిపోవడంతో నీరందించడంలో మూడు, నాలుగు రోజులు ఆలస్యమైందన్నారు. బుధవారం ఉదయానికి నీటి విడుదలను 3200 క్యూసెక్కులకు పెంచుతామని, ప్రతి ఎకరాకు నీరందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో వరదల కారణంగా దెబ్బతిన్న రైతులకు రెండు, మూడు రోజుల్లో నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. సకాలంలో నీరందక ఎండిపోయిన పంటలకు పరిహారం ఇచ్చే విషయమై మంత్రిని విలేకరులు ప్రశ్నించగా పరిశీలిస్తున్నామని చెప్పారు. మంత్రి వెంట సత్తుపలి ఎమ్మెల్యే మట్టా రాగమయి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీఈ విద్యాసాగర్ ఉన్నారు.

# తెలంగాణలో మావోయిస్టులకు పట్టు కష్టం




**రెడ్‌కార్నర్ నోటీసు జారీ సుదీర్ఘ ప్రక్రియ**

**డీజీపీ డా.జితేందర్ వెల్లడి**

**హైదరాబాద్:** తెలంగాణలో మావోయిస్టులకు ఇకపై పట్టు దొరకడం కష్టమని డీజీపీ డా.జితేందర్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ పార్టీ నాయకత్వమంతా ఛత్తీస్‌గఢ్‌కే పరిమిత మైందని, ఇటువైపు రావడానికి ప్రయత్నించినప్పుడల్లా వారికి పోలీసుల చేతిలో ఎదురుదెబ్బలు తప్పడం లేదన్నారు. మంగళవారం డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదనపు డీజీపీ(శాంతి భద్రతలు) మహేశ్ భగవత్, ఐజీలు చంద్రశేఖర్‌రెడ్డి, సత్యనారాయణ, ఎం.రమేశ్ లతో కలిసి ఆయన మాట్లాడారు. 'ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులపై రెడ్‌కార్నర్ నోటీసు జారీ అనేది సుదీర్ఘ ప్రక్రియ. ఇప్పటికే తమ నివేదికను సీబీఐ ఆమోదించి ఇంటర్‌పోల్‌కు పంపింది. ఇటీవల కుమురం భీం జిల్లా జైనూర్‌లో మత ఘర్షణలు చోటు చేసుకోవడం దురదృష్టకరం. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. హ్యాకింగ్‌కు గురైన అనంతరం పోలీసుశాఖ వెబ్‌సైట్‌లను పునరుద్ధరించడంపై దృష్టి సారిం చాం. త్వరలోనే పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తాం. రాష్ట్రంలో గణేశ్ నిమజ్జన ప్రక్రియతోపాటు మిలాద్-ఉన్-నబీ ర్యాలీలు ప్రశాంతంగా ముగిశాయి. 5,879 ప్రాంతాల్లో 1,36,638 విగ్రహాల నిమజ్జనం జరిగింది. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా 330 ర్యాలీలు జరిగాయి. ఒక్క నారాయణపేట పట్టణంలోనే రెండు వర్గాల మధ్య జెండా విషయంలో చిన్నపాటి వివాదం చెలరేగగా వెంటనే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చాం' అని వివరించారు.

# 9న సింగరేణి కార్మికులకు బోనస్ చెల్లింపు

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇటీవల ప్రకటించిన లాభాల వాటా బోనస్‌ను అక్టోబరు 9న చెల్లించేందుకు యాజమాన్యం ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా పర్యటనలో ఉన్న సంస్థ సీఎండీ బలరాం మంగళవారం ఉదయం సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలతో నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. గతేడాది(2023-24) సంస్థ సాధించిన నికర లాభాలలో రూ.796 కోట్లను బోనస్‌గా ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. గత ఆర్థిక సంవత్సరంలో కార్మికుడు విధులకు హాజరైన రోజుల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని బోనస్ చెల్లిస్తారు. సగటున ఒక్కొక్కరికీ రూ.1.90 లక్షల చొప్పున బోనస్ వచ్చే అవకాశం ఉంది. సింగరేణిలో పని చేస్తున్న దాదాపు 25 వేలమంది కాంట్రాక్టు ఉద్యోగులకు తొలిసారిగా బోనస్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో విధి విధానాలను రూపొందించాలని సీఎండీ ఆదేశించారు. కాంట్రాక్టర్ల వద్ద పనిచేసిన వారి సమాచారాన్ని సేకరించి దసరా పండుగకు ముందే వారికి కూడా బోనస్ చెల్లించాలని స్పష్టం చేశారు.

# తుది దశకు పంట నష్టం సర్వే

### త్వరలో రైతుల ఖాతాల్లో పరిహారం జమ: మంత్రి తుమ్మల

**ఖమ్మం:** భారీ వర్షాలు, వరదలతో పంటలు నష్టపోయిన ప్రతి రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుందని వ్యవసా యశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పంట నష్టం లెక్కించేందుకు చేపట్టిన సర్వే తుది దశకు చేరుకుందని తెలిపారు. మంగళవారం ఆయన ఖమ్మం కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యా పేట, నల్గొండ, నాగర్‌కర్నూల్, వికారాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి పంట నష్టానికి సంబంధించిన నివేదికలు అందాల్సి ఉందన్నారు. మిగిలిన జిల్లాల్లో నష్టం అంచనాపై ప్రభుత్వానికి నివేదిక అందిందని వెల్లడించారు. ఈ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమర్పించిన అనంతరం రైతుల ఖాతాల్లో పరిహారం జమచేస్తామని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రానికి రూ.10వేల కోట్ల నష్టం జరిగినట్లు కేంద్రానికి నివేదించామన్నారు. కేంద్ర ప్రభుత్వం న్యాయం చేస్తుం దన్న నమ్మకం ఉందని తెలిపారు. వరదల కారణంగానే రుణమాఫీ వర్తించని రైతుల కుటుంబ నిర్ధారణ సర్వే కాస్త ఆలస్యమైందని చెప్పారు. ఇప్పటివరకు అందిన వివరాల మేరకు రుణాలు మాఫీ చేస్తున్నామన్నారు. ఖమ్మం నగరంలో మున్నేరుకు ఇరువైపులా చేపట్టిన రక్షణ గోడల నిర్మాణ పనులను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ త్వరలోనే వస్తుందని చెప్పారు. మున్నేరు రిటైనింగ్ వాల్‌ను రీడిజైనింగ్ చేస్తామని తెలిపారు.

# లక్ష్యాల సాధనలో రాష్ట్రం ముందడుగు

### శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ఢిల్లీ:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లే అయినప్పటికీ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ముందడుగు వేస్తోందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నేతృత్వంలో రెండు రోజులుగా ఇక్కడ జరిగిన కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సదస్సులో 'సుస్థిర అభివృద్ధిలో శాసన వ్యవస్థల పాత్ర' అన్న అంశంపై ఆయన మాట్లాడారు. "విద్య, ఆరోగ్యం, సమానత్వం, పరిశుభ్రమైన తాగునీరు, ఆర్థిక వృద్ధి వంటి రంగాల్లో జాతీయ ర్యాంకింగ్‌లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రంలో గత డిసెంబరులో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500కే వంట గ్యాస్ పథకాలు మహిళా సాధికారతకు ఎంతో తోడ్పడుతున్నాయి. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి.. పేదలకు ఖరీదైన వైద్యం ఉచితంగా అందిస్తున్నాం. 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే పేద గృహ వినియోగదారులకు ఉచితంగా సరఫరా చేస్తున్నాం. రైతుల మేలు కోసం దేశ చరిత్రలో మొదటిసారిగా రూ.రెండు లక్షల రుణమాఫీని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది.



# నూతన అధికారులు విధి నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి

### రాచకొండ కమిషనర్ సీపీ సుధీర్ బాబు

### ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ పోలీసు శాఖలో నూతనంగా ఎంపికై శిక్షణలో ఉన్న 56 మంది ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ యొక్క ప్రాధాన్యత,గొప్పదనాన్ని వివరించి, పలు విలువైన సూచనలు ఇచ్చారు. పోలీసు శిక్షణ జీవితంలో గొప్ప అవకాశం అని, శిక్షణ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణాధికారులు,అధ్యాపకులు నేర్పే అంశాలను శ్రద్ధాసక్తులతో నేర్చుకోవాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల పైన పూర్తి స్థాయి పరిజ్ఞానం,అవగాహన పెంచుకోవాలని,తద్వారా విధి నిర్వహణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం ద్వారా సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు సత్వర న్యాయం అందించే గొప్ప అవకాశం లభిస్తుందని,అది గొప్ప సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించాలని,పౌరసేవలకు అంకితం కావాలని,పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. సివిల్ వివాదాలకు దూరంగా ఉండాలని, పోలీస్ స్టేషన్కు వస్తే న్యాయం జరుగుతుందనే ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా పని చేయాలని,కింది స్థాయి సిబ్బందితో స్నేహపూర్వకంగా మెలగాలని, కలసికట్టుగా పని చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిర,ఎసిపి నరేందర్ గౌడ్,ఎసిపి రమేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# తుర్కయంజాల రైతు సేవ సహకార సంఘం 51వ మహాజన సభ సమావేశం

తుర్కయంజాల్: సెప్టెంబర్24 (వాయిస్ టుడే) రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని, ది తుర్కయంజాల రైతు సేవ సహకార సంఘం 51వ మహాజన సభ డీసీసీబీ ఛైర్మన్ కొత్త కురుమ సత్తయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల కోసం సహకార సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతులకు సకాలంలో సహకార సంఘం ద్వారా రుణాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ, డైరెక్టర్లు, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, రైతులు బారి సంఖ్యలో పాల్గొన్నారు.



# దళిత రైతులపై అమానుషంగా దాడులు

### ఈ దాడులను ఖండించిన గ్యార మల్లేష్

అబ్దుల్లాపూర్ మెట్: సెప్టెంబర్24 (వాయిస్ టుడే) మండల పరిధిలోని పిగ్లీపూర్ గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుందని ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ గ్యార మల్లేష్ అన్నారు. పిగ్లిపూర్ గ్రామ సర్వే నంబర్17లోని ప్రభుత్వ భూమి, ఈ భూమిలో దళితులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి ప్రభుత్వ భూమిలో మెరుగు గోపాల్ యాదవ్, అతని అనుచరులు కబ్జా చేసి వెంచర్ చేస్తుండగా, అడ్డుకున్న రైతులను గుండాలను పెట్టి కర్రలు, రాళ్లతో విచక్షణ రహితంగా దాడులు చేయించారని, ఈ దాడిలో దళిత రైతులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోనీ వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, దళితుల భూములు దలితులకే దక్కేల ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కమిటీ తరపున గ్యార మల్లేష్ డిమాండ్ చేశారు.

# ఘనంగా జాతీయ సేవా పథక దినోత్సవం వేడుకలు

ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్24 (వాయిస్ టుడే) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం, జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ అధ్యక్షత వహించగా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని, డాక్టర్ రచనలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేశ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటిస్తూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని తెలిపారు. కళాశాల ఆవరణ నుండి వాలంటీర్లు "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతకు సంబంధించి సమాజాన్ని చైతన్య పరచాలనే ఆలోచనతో ఇబ్రహీంపట్నం బస్టాండ్ వరకు నినాదాలు చేశారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాకేష్ భవాని విద్యార్థిని విద్యార్థులతో "స్వచ్ఛ ప్రతిజ్ఞ"ను చేయించడం జరిగింది.ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని, డాక్టర్ రచనలు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ దిశగా పయనించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.






# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ ప్రముఖులతో సమావేశం

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావు పార్టీకి చెందిన బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు. తమిళనాడులో బీసీల సంక్షేమం, సముద్ధరణకు అమలవుతున్న పథకాలు,కార్యక్రమాల అధ్యయనానికి పార్టీకి చెందిన బీసీ నాయకులు త్వరలో ఆ రాష్ట్రంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా కేటీఆర్ మంగళవారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బూడిద భిక్షమయ్య గౌడ్ తదితరులతో భేటీ అయ్యారు.

బీసీ నాయకులతో కేటీఆర్ పలు అంశాలపై లోతుగా చర్చించారు,పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, ఆంజనేయులు గౌడ్,శుభప్రద పటేల్, ఉపేంద్రాచారి,కిశోర్ గౌడ్, నాయకులు చిరుమళ్ల రాకేష్,గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాజారాం యాదవ్, రవీందర్ సింగ్,ఆలకుంట హరి,వొడపల్లి మాధవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ ఫీజు చెల్లింపు చివరి తేదీ

ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్24 (వాయిస్ టుడే) తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ తత్కాల్ పథకం కింద ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫీజు గడువు తేదీలను ప్రకటించిన, టాస్ డైరెక్టర్ ఎస్ డి/పివి శ్రీహరి తెలిపారు. ఈనెల 25,26 తేదీలలో తత్కాల్ పథకంలో పరీక్షా రుసుమును చెల్లించడానికి అభ్యర్థులకు అవకాశం కల్పించారు. సాధారణ పరీక్ష రుసుముతో పాటు, ఎస్ఎస్సికి రూ.500/-, ఇంటర్మీడియట్‌కు రూ.1000/- అదనపు రుసుము. అధికారిక వెబ్‌సైట్ www.telanganaopenschool.org ద్వారా లేదా రాష్ట్రంలోని మీ-సేవా/TG-ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా చెల్లింపును పూర్తి చేయవచ్చు. తత్కాల్ కింద పరీక్ష ఫీజు చెల్లించిన అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్‌లను అధికారిక వెబ్‌సైట్ నుండి ఈనెల 30వ తేదీ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు వచ్చేనెల మూడవ తేదీ నుండి 9వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు భరోసా

### పీఏసీ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీకి చెందిన శివనందుని చైతన్యకి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.5 లక్షల రూపాయలు మరియు మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ కి చెందిన ఈశ్వర్ కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ.1 ఆర్థిక సహాయానికి సంబంధించిన ఎల్ ఓ సి పత్రాలను మంజూరు పత్రాలను బాధిత కుటుంబాలకు అందచేసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ సందర్భంగా వైద్య చికిత్సకు సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీకి బాధితుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ యాదవ్, ప్రసాద్, సాంబశివరావు, శ్రీనివాస్ , గుమ్మడి శ్రీనివాస్, డిఎస్ఆర్కె ప్రసాద్, పురెందర్ రెడ్డి, సైదేశ్వర్, ప్రశాంత్, పూర్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య నిర్వహణ పనుల అధ్యయనం జీహెచ్ఎంసీ కార్పొరేటర్ల మేఘాలయ పర్యటన

### డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డి




కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జీహెచ్ఎంసీ అధికారిక అధ్యయన పర్యటనలో భాగంగా మేఘాలయ రాష్ట్ర రాజధాని షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు లోని వివిధ ప్రాతాలలో పారిశుధ్యం మరియు వ్యర్థాల నిర్వహణ లో అవలంభిస్తున్న విధి విధానాలను డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డితో, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ గౌడ్, మంజుల రఘునాథ్ రెడ్డి, మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ మేఘాలయ రాష్ట్ర రాజధాని షిల్లాంగ్ లో స్వచ్ఛ గ్రామంగా పేరొందిన మాఫ్లీనాంగ్ లో పర్యటించడం జరిగిందని, ఆసియాలోనే అత్యంత పరిశుభ్ర నగరంగా గుర్తింపు పొందిన మాఫ్లీనాంగ్ లో గ్రామస్తులు పరిశుభ్రత కోసం అనుసరిస్తున్న విధి విధానాల గురించి వారిని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా మేఘాలయ, షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు లోని వివిధ ప్రాంతాలలో పారిశుధ్యం మరియు వ్యర్థాల నిర్వహణలో అవలంభిస్తున్న విధి విధానాలను, పట్టణ అభివృద్ధి పద్ధతులు, పురపాలక సేవలలో అమలవుతున్నా ఉత్తమ పద్ధతులను సేకరించి, విజయవంతమైన పారిశుధ్య విధానాలను పరిశీలించి హైదరాబాద్ మహా నగరంలో అమలు పరిచేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

# ఫతేనగర్ డివిజన్ అమృత్ నగర్ తండావాసులకు ఇండ్లు కెటాయించాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజక వర్గం మూసాపేట సర్కిల్ డివిజన్ ఫతేనగర్ పరిధిలోని అమృత్ నగర్ తండాలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో ఎన్నో ఏళ్లుగా నిరుపేదలు కూకట్ పల్లి నాలా పక్కన కూలి పనులు చేసుకుంటూ గుడిసెల్లో జీవనం సాగిస్తున్న తండా వాసులు గతంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడుగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి డివిజన్ పరిధిలోని సమస్యాత్మక తండా ప్రాంతాన్ని వారు పరిశీలించారు. బీఆర్ఎస్ అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుతంలో 130 మంది కుటుంబాలలో కొంత మందికి లాటరీ ద్వారా ఇండ్లు మంజూరు అయ్యాయని, నాలా పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి ఇండ్లు కేటాయిచినట్టుగా తండావాసులో మిగిలిన 60 మంది కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలని గతంలో కూకట్ పల్లి నియోజక వర్గంలో ఉన్న కైతలాపూర్ లో తండా వసూలకు ఇండ్లు కేటాయించారు. అదే విధంగా తండాలో మిగిలిన కుటుంబాలకు కైతలాపూర్ లో ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కంచి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, సురేందర్ నాయుడు, కన్నయ్య, సాగర్, మోత్యా నాయక్, గౌడ నాయక్ పాల్గొన్నారు.



ఉప్పల్లో సాయంత్రం కురిసిన భారీ వర్షానికి మెయిన్ రోడ్, పద్మావతి కాలనీలో రోడంతా జలమయం కావడంతో మాన్యుహెూల్స్ వద్ద ఇరుక్కుపోయిన చెత్తను తొలగిస్తున్న ట్రాఫిక్ సిఐ మాధవి లత వారి సిబ్బంది దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

# మూసాపేట డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 24(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను మూసాపేటలోని ఆయన కార్యాలయంలో స్థానిక నాయకులతో పాటు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మున్సిపాలిటీలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ పరిధిలో గతంలో అనుమతులు పొంది కొనసాగుతున్న పనులతో పాటు కొత్తగా చేయాల్సిన పనులపై వాటి కోసం నిధుల విడుదల పైనా ఇరువురు చర్చించారు. కొనసాగుతున్న పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందులో బాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ భేటీపై రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో



చేయాల్సిన పనులు ఇంకా ఉన్నాయని వాటిని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# 15వ ఆర్థిక సంఘం నిధులకు కౌన్సిల్ ఆమోదం

## మేయర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం

## ప్రతిపాదిత 17ఎజెండా అంశాల్లో 16 అంశాలకు అంశాలకు ఆమోదం తెలిపిన కౌన్సిల్....

### ఎక్స్ అఫీషియో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి

### విద్యా వైద్యం అభివృద్ధి సంక్షేమ లపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి: మంత్రి కొండా సురేఖ

వరంగల్ ( వాయిస్ టుడే) 24 సెప్టెంబర్ : బల్దియా ప్రధాన కార్యాలయం లో మంగళవారం నాడు మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది ఈ సందర్భం గా 15వ ఆర్థిక సంఘం నిధులకు కౌన్సిల్ తమ ఆమోదం తెలిపింది. ప్రస్తుత పాలక వర్గానికి చెందిన 61 వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు, మాజీ కార్పొరేటర్ ఎలుగం శ్రీనివాస్ ల మృతి కి సంతాప సూచకం గా కౌన్సిల్ కొద్దీ సేపు మౌనం పాటించింది.

కౌన్సిల్‌లో ప్రతిపాదిత 17ఎజెండా అంశాల్లో 16 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రిగా మొదటిసారి గా కౌన్సిల్ కు హాజరైన కొండ సురేఖ కు మేయర్, కమిషనర్, ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ విద్యా వైద్యం అభివృద్ధి సంక్షేమ లపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి అమలు కు కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు.

జిడబ్ల్యుఎంసీ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలలో స్టేడియం లో ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ఆమోదం నిమిత్తం పంపాలన్నారు. నగరంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి వరంగల్ నగరం స్వచ్ఛదనం పచ్చదనంతో పరిఢవిల్లేలా మరింత పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో వరదల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో అధికారులు శ్రమ ప్రశంసనీయమని ఈ సందర్భంగా కౌన్సిల్ తరపున వారిని అభినందిస్తూ ప్రశంస పత్రాలు కూడా జారీ చేయాలని మంత్రి కోరారు.

మహానగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులతో సహా అదనంగా 100 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరుతూ కౌన్సిల్ తీర్మానించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపి మంజూరుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ప్రాపర్టీ సెల్ఫ్ అసెస్మెంట్ క్రింద ఇంటి యజమానులకు 25 రెట్లు అధికంగా నమోదైన పన్నును మాఫీ చేయుటకు కౌన్సిల్లో తీర్మానించడం జరిగింది. ఒకే ఇంటికి రెండు నల్లాల పన్ను బిల్లులు వస్తున్న యజమానుల వివరాలు సేకరించి వాటిని రద్దు చేయుటకు కౌన్సిల్లో ప్రతిపాదించాలని మంత్రి కోరా హైదరాబాద్కు ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయుటకు బహుముఖ వ్యూహాలను సీఎం అమలు చేస్తున్నారని అన్నారు.

2050 వరకు జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందిస్తున్నామని, ఫార్మా సిటి, ఐటి సర్వీసెస్, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, ఎకో టూరిజం, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, స్టేడియం, ఎయిర్ పోర్టు, లాజిస్టిక్స్ పార్కు, టూరిజం వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా మాస్టర్ ప్లాన్ ను తయారు చేస్తున్నామని అన్నారు. వరంగల్ నగరం ఇన్నర్ రింగ్ రోడ్డు మరియు ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపడుతున్నామని, వరంగల్ లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు.

నగరంలో డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, 40 ఏళ్ల పైబడిన మహిళలను గుర్తించి వారికి మల్టీ విటమిన్ మందులను పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహించుటకు గాను అన్ని చెరువులు కుంటలలో గుర్రపు డెక్కలు తొలగించాలన్నారు. మెప్మా విభాగంలో టౌన్ మిషన్ కోఆర్డినేటర్ (టి ఎం సి) కే. రమేష్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాడని తన దృష్టికి వచ్చిందని వెంటనే తన ప్రవర్తన మార్చుకోవాలని రమేష్ ను మంత్రి మందలించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి సభకు విచ్చేసిన అందరికి రాబోవు బతుకమ్మ పండుగ మరియు విజయ దశమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత రెండవ అతిపెద్ద మహానగరమైన వరంగల్ సమగ్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించి బహుముఖ వ్యూహాలను అమలు చేస్తున్నారన్నారు. వరంగల్ నగర ప్రజల చిరకాల వాంఛగా మిగిలిపోయిన భూగర్భ మురుగు నీటి పారుదల (U.G.D) వ్యవస్థ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. గత జూన్ మాసంలో వరంగల్ పర్యటన సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మరియు జిల్లాకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు అధికారులతో సమీక్షించి గ్రేటర్ వరంగల్ సమగ్రాభివృద్ధికి చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పై దిశా నిర్దేశం చేశారని,అందులో భాగంగా దేశంలోనే పేరుగాంచిన ప్రైవేట్ సంస్థతో డి.పి.ఆర్ తయారు చేయుటకు ఎంపిక చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, అండర్ గ్రౌండ్ కేబుల్స్, అండర్ గ్రౌండ్ వరద నీటి కాలువలు, అండర్ గ్రౌండ్ తాగు నీటి సరఫరా ప్రాజెక్టులను S.T.Pలను అమలు చేసేందుకు నిపుణులచే డి.పి.ఆర్.లు సిద్ధమవుతున్నాయన్నారు. వరంగల్ నగరాభివృద్ధి శరవేగంగా

దూసుకెళుతున్నది. మున్సిపల్ జనరల్ ఫండ్స్, 15వ ఆర్థిక సంఘం నిధులు, స్మార్ట్ సిటీ ఇతర ప్రభుత్వ నిధులతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్ లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ డివిజన్లలో అత్యవసర పనుల నిమిత్తం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. హన్మకొండ ప్రాంతంలో కీలకమైన నయీమ్ నగర్ నాలా విస్తరణ, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న వంతెనల విస్తరణ అభివృద్ధి పనులు ఇరిగేషన్, జి.డబ్ల్యు.ఎం.సి., ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆరు నెలల్లోనే పూర్తి చేయడం అభినందనీయమన్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ముందుకు తీసుకుపోవడంలో కృషి చేసారు. నయీమ్ నగర్ బ్రిడ్జి వేగవంతంగా పూర్తి కావడం వల్ల మన పాలకవర్గానికి మంచి పేరు లభించిందని తెలియజేస్తున్నాను.

వరంగల్ మహానగరంలో ఇటీవల రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసినను బల్దియా ఆధ్వర్యంలో కమిషనర్ గారి సారధ్యంలో అధికారులు, డి.ఆర్.ఎఫ్ ప్రత్యేక బృందాలను, మాన్ సూన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నగర ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరిగింది.వరద బాధితుల సహాయార్థం 25 పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశాం. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించడం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు భోజనం, అల్పాహారం, దుప్పట్లు, ఉచిత వైద్య శిబిరం తదితర వసతులు కల్పించడం జరిగిందన్నారు.

వరంగల్ మహానగరాభివృద్ధికి సహకరిస్తున్న జిల్లాకు చెందిన అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి తూర్పు శాసన సభ్యురాలు కొండ సురేఖ కి, వరంగల్ ఎంపీ కడియం కావ్య కి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి, స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి కి, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు కు, వరంగల్ మహానగర పాలక సంస్థ కార్పొరేటర్లకు, బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్విని తానజీ వాఖడే కి మరియు అధికారులకు కూడా ఈ కౌన్సిల్ సమావేశం ద్వారా మేయర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వరంగల్ (పశ్చిమ)శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అన్ని పార్టీల సభ్యులకు పార్టీలకు అతీతంగా మాట్లాడే అవకాశం కల్పించడం జరిగిందని అట్టి అంశాలపై మంత్రి ఆధ్వర్యంలో ఓపికగా వినడం జరిగిందని తాము ఏమి చేయబోతున్నాము స్పష్టంగా చెప్పడం జరిగిందని అందుకు అనుగుణంగానే కార్యక్రమాలు ఉంటాయని ఒక పద్ధతి ప్రకారం గా ముందుకు వెళ్తున్నామని ఇన్ని రోజులు ఇస్తానుసారంగా నడిపిన కౌన్సిల్ ను మంత్రి శాసనసభ్యుల చొరవతో మార్గదర్శకంగా రూపొందించడం జరిగిందని వివిధ పథకాల కింద కేటాయించిన నిధులు హైదరాబాదులో పేద కురుపే ఉన్నాయని మంత్రి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని ఒప్పించి అట్టి నిధులు తీసుకురావాల్సి ఉందని రాబోయే రోజుల్లో నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి ఊహించని విధంగా నిధులు కేటాయించనున్నారని ఆశాభావం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి హైడ్రా తరహా విధానాలతో పాటు ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే అనేక విధానాలను కౌన్సిల్ సమావేశంలో చర్చించడం జరిగిందని కాళోజీ కళా క్షేత్రం ప్రారంభోత్సవం రోజున ముఖ్యమంత్రి ప్రకటించనున్నారని శాసనసభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు..గ్రేటర్ వరంగల్ నగరంలో ఉన్న సమస్యలపై కార్పొరేటర్లు, అధికారులతో తరచుగా సమావేశాలు నిర్వహించి పరిష్కరించుకోవాలన్నారు. నగరంలో క్రమబద్ధంగా మంచినీటి సరఫరా అన్ని ప్రాంతాలకు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల అసెంబ్లీ నియోజకవర్గం లోని విలీన గ్రామాలలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని, ఉపస్థితిలో ఉన్న బావులకు మోటార్లను బిగించి ప్రత్యామ్నాయంగా మంచినీటి సరఫరా చేయవచ్చని తెలిపారు. వీధి దీపాలకు బల్బులు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని బతుకమ్మ నిర్వహణకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ తూర్పు శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నయీమ్ నగర్ నాలా, బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేయడం వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తన నియోజక వర్గ పరిధి లోని జవహర్ నగర్ కాలనీ ఇతర కాలనీలకు వరద ముప్పు తప్పిందని,ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేను, నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

నియోజవర్గంలోని ప్రధాన రహదారులైన ఖమ్మం రోడ్డు, కరీంనగర్ రోడ్ లపై సెంట్రల్ మీడియన్ ల ఏర్పాటు తో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

యువకులు చెడు వ్యసనాల వైపు మరల కుండా ఉండేందుకు వారిని క్రీడల వైపు మళ్లించేందుకు ఇండోర్ స్టేడియాలను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. బల్దియాలో పారిశుధ్య కార్మికుల కొరత ను అధిగమించడానికి 250 మందిని త్వరలో నియమించుటకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పలువురు కార్పొరేటర్లు తమ వార్డులలో ఉన్న పలు సమస్యలు డ్రైనేజ్ రోడ్లు వీధి దీపాల ఏర్పాటు పారిశుద్ధ్యం, కుక్కల కోతుల నివారణ, పార్కుల నిర్వహణ తదితర సమస్యల గురించి మంత్రి, మేయర్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. ఈ సమావేశంలో జీ డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, డిప్యూటీ మేయర్ రిజ్వాన శమీమ్ మసూద్,కార్పొరేటర్లు, బల్దియాలోని అన్ని వింగ్ విభాగాల అధికారులు, వైద్య ఆరోగ్య, ఎన్పీడీసీఎల్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీఓ 25 ను వెంటనే ఉప సంహరించాలి



తొర్రూరు, సెప్టెంబర్ 24 వాయిస్ టుడే: జీ ఓ 25 ఉత్తర్వులను సవరించాలని తొర్రూర్ మండలంలోని ఉపాధ్యాయులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పీ ఆర్ టీ యు తొర్రూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి, పులి ముత్తిలింగం మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఉత్తర్వులు జీ ఓ పూర్తిగా అశాస్త్రీయంగా ఉన్నవన్నారు. ఈ ఉత్తర్వుల అమలువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గుణాత్మక విద్యను పెంపొందించాలనే లక్ష్యం నెరవేరుటకు ఆటంకంగా ఉన్నది. 90 మంది విద్యార్థులు 5 తరగతులకు కేవలం ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఒకరోజులో 18 సబ్జెక్టు బోధించడం, కనీస అభ్యసన సామర్థ్యాల సాధన కార్యక్రమానికి సంబంధించి రిపోర్టులు తయారుచేయడం సాధ్యం కాదు.ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు బోధించేలా ఉపాధ్యాయులను నియమించాలి. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రాథమికస్థాయిలో జిల్లాలవారీగా ఉపాధ్యాయుల సంఖ్య మరియు విద్యార్థుల సంఖ్య నిష్పత్తికి అనుగుణంగా మాత్రమే ఉపాధ్యాయుల సేవలను మరింత సమర్ధవంతంగావినియోగించుకునే విధంగా ఉత్తర్వులను సవరిస్తూ తగు చర్యలు తీసుకోగలరని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాకూబ్ రెడ్డి, సంపత్, ఉప్పలయ్య, రాకేష్, యాకయ్య, రవీందర్,రంజాన్ తదితరులు పాల్గొన్నారు.



రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి (2002)ఆధ్వర్యంలో మంగళవారం ఇంజనీర్స్ డే సందర్భంగా స్థానిక ఎస్వి హొటల్ యందు వివిధ ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్నటువంటి ఇంజనీర్లని ఘనంగా సన్మానించారు.

– భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

## ఇంటింటికి మొక్కలు నాటి పచ్చదనం పరిశుభ్రతను కాపాడండి

### భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వేంకటేశ్వర్లు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు భువనగిరి పట్టణంలోని స్థానిక 5, 6, 7, 18వ వార్డుల యందు ఇంటింటికి పూల మొక్కలు, పండ్ల మొక్కలను (దానిమ్మ, ఉసిరి, మందార, జామ, నిమ్మ, మల్లెపువ్వ ఇతరతర చెట్లు) భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టీ వేంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేయబడుతాయని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ఇట్టి మొక్కలను నాటి వాటి యొక్క సంరక్షణ బాధ్యతలు చూసుకోవాల్సిందిగా కోరుతూ, అందరూ కూడా పర్యావరణ పరిరక్షణ కొరకై కంకణ బదులు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ వార్డు సభ్యులు ఆబోతుల కిరణ్ కుమార్, తుమ్మల అనురాధ పాండు, వార్డు అధికారులు, పురపాలక అధికారులు, రిసోర్స్ పర్సన్లు, సిబ్బంది, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.ం

## ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

### సీపీఎం పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య



తొర్రూరు, సెప్టెంబర్ 24 వాయిస్ టుడే : ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని సిపిఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో గత రెండు రోజుల క్రితం ఆదివారం జరిగిన సిపిఎం పార్టీ పట్టణ మహాసభలో కొమ్మనబోయిన యాకయ్యను పట్టణ కార్యదర్శిగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, మండల కమిటీ పట్టణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమ్మనబోయిన యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మరియు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నన్ను గుర్తించి నాకు సీపీఎం పట్టణ కార్యదర్శిగా పదవి బాధ్యతలు అప్పజెప్పిన తొర్రూరు మండల కమిటీకి పట్టణ కమిటీకి జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టణ కేంద్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.



## సేవాతరుణి సేవలు అభినందనీయం

తొర్రూరు, సెప్టెంబర్ 24 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి సేవలు అభినందనీయమని మాటేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ అన్నారు. మంగళవారం లయన్ పెరుమండ్ల రమేష్–స్వాతి దంపతుల కుమార్తె ఆశ్రిత గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ మాధవ పెద్ది వాణి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మాటేడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్రై,బెల్ట్ ఎన్ఎంఎంఎస్ నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల అవసరం మేరకు సేవలు అందించేలా లయన్స్ సేవా తరుణి సంస్థ పనిచేస్తున్నారని,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఆదుకునేందుకు సంస్థలు ముందుకు వచ్చి,పేద విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూసి డాక్టర్ వేలూరి శారద,క్లబ్ జోన్ చైర్ పర్సన్ రేవూరి శ్రీదేవి,క్లబ్ కార్యదర్శి ఆమంచి రాధిక, కోశాధికారి గాదే మనీ,డిసి శైలజ,లయన్ ఉమాదేవి, లయన్ రజిని, లయన్ సంధ్యారాణి,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, హేమలత, ఎల్లాగౌడ్, సంజయ్ కుమార్, శోభా, సునీత తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వట్టి మల్ల ఎల్లయ్య మృతి

వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 24: కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం రత్నగిరి పల్లె గ్రామానికి చెందిన వట్టిమల్ల ఎల్లయ్య (78) అనే వ్యక్తి ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి బస్టాండ్లో గుండెపోటుతో మంగళవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో మరణించారు. రత్నగిరి పల్లె గ్రామానికి చెందిన వట్టిమల్ల ఎల్లయ్య గతవారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా అతని ని అతని భార్య రాజవ్వ గజ సింగవరం బస్ స్టాప్ లో ఆర్టీసి బస్సు ఎక్కి కరీంనగర్ లోని ఓ ఆసుపత్రికి తరలిస్తుండగా గొల్లపల్లి బస్టాండ్ సమీపంలో గుండెపోటు రావడంతో కండక్టర్ బస్సును ఆపి వృద్ధ దంపతులైన ఇద్దరినీ బస్సు నుంచి కిందికి దింపారు. గుండెపోటుకు గురైన ఎల్లయ్య ను అతని బార్య రాజవ్వ బిజెపి నాయకులు మాలోత్ సాయి కిరణ్ నాయక్ రిపోర్టర్ భూశంకర్లు బ్రతికించే ప్రయత్నం చేశారు. అంతలోనే ఎల్లయ్య అక్కడికక్కడే మరణించారు.



# నాయి బ్రాహ్మణ కులస్తులను ఆదుకోండి

**కులానికి సంబంధం లేని వ్యక్తి కార్పొరేట్ స్థాయిలో సెలూన్ షాప్ ఓపెన్ చేస్తున్నాడు**

**ఆపుదల చేసి న్యాయం చేయాలని ప్రభుత్వ విప్‌కు నాయి బ్రాహ్మణుల వినతి**

వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 24: వేములవాడ పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కులవృత్తి కొనసాగుతూ వస్తుంది. కార్పొరేట్ స్థాయిలో నాయి బ్రాహ్మణ కులానికి చెందని వ్యక్తి దసరా లోపు నూతనంగా సెలూన్ షాప్ ఓపెన్ చేసి, కులవృత్తిని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నాడని, అట్టి షాపును ప్రారంభం కాకుండా చూడాలని మంగళవారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు పట్టణ నాయి బ్రాహ్మణ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ తరపున వినతిపత్రం ఇచ్చారు. కార్పొరేట్ స్థాయిలో కులానికి చెందని వ్యక్తి షాప్ ప్రారంభిస్తే కులవృత్తి దెబ్బతినడమే కాకుండా, వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని, అట్టి షాపును ప్రారంభం కాకుండా చూడాలని, నాయి బ్రాహ్మణ కులస్తులకు న్యాయం చేయాలని వారు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయి బ్రాహ్మణ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం నవీన్ నాయి, గంగిపెల్లి చిరంజీవి నాయి, సారంపెల్లి సంతోష్ నాయి, ఇన్నారం రమేష్ నాయి, వెలిచాల శ్రీకాంత్ నాయి, ఇన్నారం సాగర్ నాయి, గడ్డం రాజు నాయి కులస్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న దివ్యాంగుల బస్ పాస్ స్పెషల్ క్యాంప్ మేళా

**సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు**



వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని దివ్యాంగులకు బస్ పాస్ ల జారీ మేళా నిర్వహించనున్నట్లు సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం సిరిసిల్ల కొత్త బస్టాండ్ లోని బస్ పాస్ కౌంటర్ లో సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ లో లోకో మోటర్/ఆర్థో 40 శాతం మించి ఉండాలని, వినికిడి మరియు దృష్టిలోపం ఉన్నవారికి 100% ఉండాలని, మెంటల్ రిటార్డేషన్ ఉన్న వారి ఐక్యూ 69 శాతం కంటే తక్కువ ఉండాలని తెలిపినారు. కావున దివ్యాంగులు ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, సదరం సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ మరియు ఐడి కార్డ్ సర్వీస్ ఛార్జ్ కొరకు ఆర్ ఎస్:50/- యాభై రూపాయలు తీసుకొని సిరిసిల్ల కొత్త బస్టాండ్ లో నిర్వహించు దివ్యాంగుల బస్ పాస్ స్పెషల్ క్యాంప్ మేళా నందు పిహెచ్ సి బస్ పాస్ లను పొందాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో బీరు సీసాలు

**మండలంలో పెరిగి పోతున్న మందు బాబుల ఆగడాలు**

**గుడిని, బడిని అపవిత్రం చేస్తున్న వైనం**




వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా : ఎల్లారెడ్డి పేట మండలంలో మందుబాబుల వికృత చేష్టలు, ఆగడాలు అధికమవుతున్నాయి. మద్యం సేవించుటకు చోటు దొరకనట్లు గా గుడిలో, బడిలో మద్యం త్రాగుతూ ఖాళీ సీసాలు అక్క డే వదిలి వదిలి వెళుతున్నారు. మండలంలోని బండ లింగం పల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మందు బాబులు బీర్లు త్రాగి ఖాళీ సీసాలు పాఠశాల హాలులో వదిలి వెళ్ళారు. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పాఠశాల హాలులో ఖాళీ బీరు సీసాలు కనిపించడం తో వారు ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సంఘటన ను విడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వెలుగులోకి వచ్చింది. గత నాలుగు రోజుల క్రితం బోప్పాపూర్ లోని మల్లేశుని గుట్ట పై నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన ద్వారం ఎదుట బీర్లు త్రాగి ఖాళీ సీసాలు అక్కడే వదిలి వెళ్లారు. మందు బాబులు పవిత్ర స్థలాలు అయిన గుడినీ, బడిని ఎంచుకొని బీర్లు త్రాగడం ఖాళీ సీసాలు అక్కడే వదిలి వెళ్లడాన్ని హిందూ భక్తులు, విద్యార్థుల తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు సంఘటనలు చూస్తుంటే ఎవరో కావాల నే చేస్తున్నట్లుగా కొందరు భావిస్తున్నారు. పాఠశాలల్లో, దేవాలయాల్లో వాటి పరిసరాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి ఈ సంఘటనలకు పాల్పడుతున్న వారిని గుర్తించి శిక్షించాలని హిందూ భక్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. మండలంలోనిపోలీస్ అధికారులు కూడా ఈ సంఘటన ల పై దృష్టి సారించాలని, విచారణ చేపట్టి ఇది మందు బాబుల పనా, హిందువుల మనోభావాలు దెబ్బ తినేలా ఎవరయినా కావాలని చేస్తున్నా పనా అన్న అనుమానాలను ఆయా గ్రామాలలోని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దోషులు ఎవరన్నది గుర్తించి వారిని శిక్షించాలని పోలీసులను ప్రజలు కోరుతున్నారు.

## బండలింగంపల్లి పాఠశాలను సందర్శించిన డిఈఓ

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లిగ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు బీర్లు త్రాగి ఖాళీ బీర్ బాటిళ్లు పాఠశాలలోనే వదిలి వెళ్లిన సంఘటన తెలుసుకొన్న జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ బండలింగం పల్లి ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో మద్యం సేవించిన సంఘటన పై డిఈఓ ఆరా తీశారు. ఇ మందు బాబులు పాఠశాలలోకి రాకుండా సీసీ కెమెరాలు పెట్టాలని, పాఠశాల కుగేటు ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయునికి ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలోనిఅన్ని క్లాసులను డి ఈ ఓ పరిశీలించారు. డీఈఓ వెంటపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఉన్నారు.



# తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రతను హైందవ హిందూ ధర్మాన్ని కాపాడండి

**హిందూ బంధువులు ముత్యాల పల్లవి ప్రభాకర్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి**

**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నగర సంకీర్తనతో కొనసాగిన హిందూ బంధువులు ర్యాలీ**




వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డిపేట : కలియుగ దైవం అయిన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పవిత్రతను హైందవ హిందూ ధర్మాన్ని కాపాడాలని లడ్డు ప్రసాదంలో కల్తీ లేకుండా చూడాలని హిందూ బంధువులు ముత్యాల పల్లవి ప్రభాకర్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్ర మైన ప్రదేశాన్ని సంప్రదాయాలను కాపాడాలని వారు కోరారు.

అత్యధిక ఆదాయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం రెండవ స్థానంలో ఉందన్నారు. తిరుపతి లడ్డులో కల్తి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉండోద్దని పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని హిందూ బంధువులు మంగళవారం శ్రీ మార్కండేయ ఆలయం నుండి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం వరకు అక్కడినుండి అంబేద్కర్ విగ్రహం కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు, ర్యాలీ తో పాటు నగర సంకీర్తన, భజన భక్తి పాటలు గానం చేశారు. అనంతరం ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో టపాసులు పేల్చి ఈ కార్యక్రమానికి ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గడ్డం జితేందర్, ప్రధాన కార్యదర్శి గంట వెంకటేష్ గౌడ్, ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు కృష్ణ భక్తులు సనుగుల ఈశ్వర్, మాజీ అధ్యక్షులు నందికిషన్ , శ్రీ లక్ష్మీ కేశవ పెరుమళ్ళ ఆలయ కమిటీ అధ్యక్షులు పారి పెల్లి రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటీ నరసయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్, హిందూ బంధువులు మేగి నరసయ్య ఆడేపు విఠోబా, మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండాడి వెంకట్రెడ్డి, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు నాగుల ప్రదీప్ గౌడ్, గుంపు నాగేంద్రం, గుప్తా , బచ్చు ఆంజనేయులు గుప్తా, బొమకంటి శ్రీ నివాస్ గుప్తా, కృష్ణ భక్తులు చకిలం నారాయణ గుప్తా, యమగుండ కృష్ణారెడ్డి , గన్న పెద్ద పద్మారెడ్డి, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మాలోత్ సాయికిరణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## రైతు వేదికకు తాళం వేసి నిరసన తెలిపిన రైతులు

**రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి**

వాయిస్ టుడే : ఇబ్రహీంపట్నం ప్రతినిధి సెప్టెంబర్ 24: ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దా నిరసన తెలిపిన రైతులు రైతు రుణమాఫీ,రైతు బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని రైతు వేదిక కి తాళం వేసి నిరసన తెలపడం జరిగింది. రైతులు మాట్లాడుతూ ఆగస్టు 15 వరకు రెండు లక్షల రుణమాఫీ చేస్తా అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని ఇప్పటికైనా ప్రతి ఒక్క రైతుకు రైతు రుణమాఫీ చేయాలని అలాగే వానాకాలం సీజన్ దాదాపుగా ముగిసింది. ఇప్పటివరకు రైతు బందు రాలేదు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతు రుణమాఫీ, రైతు బంధు నిధులు వెంటనే మంజూరు చేయాలని కోరారు లేని యెడల రానున్న రోజుల్లో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు ఏలేటి చిన్నారెడ్డి,నాంపల్లి రమేష్, కల్లెం చిన్న సాయన్న, బాస జలంధర్,తీగల రవీందర్ రెడ్డి,బద్దం సత్యారెడ్డి,సరసం ప్రసాద్, పడాల రాజేందర్ రైతులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు పశువుల కాపరి మృతి

హుజూరాబాద్ సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే): హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో మంగళవారం పిడుగుపాటుకు ఓ పశువుల కాపరి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. పోతిరెడ్డి పేట గ్రామానికి చెందిన కంకణాల కృష్ణకుమార్ (30) ఉదయం తనకు ఉన్న పశువులను మేత కోసం గ్రామ శివారులోకి తీసుకెళ్లగా మధ్యాహ్నం ఉరుములు పిడుగులతో కూడిన వాన పడగా అదే సమయంలో ఓ పిడుగు కృష్ణకుమార్ వద్ద పడింది. దీంతో ఆయన తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. పశువులు మేత మేసి సాయంత్రం ఇంటికి వెళ్ళగా అతని భార్య మౌనిక తండ్రి కంకణాల సమ్మయ్య కృష్ణ కుమార్ సెల్ ఫోన్ కు చేయగా పనిచేయకపోవడంతో పశువులను తీసుకువెళ్లిన చోటును వెతుక్కుంటూ వెళ్లారు. అక్కడ కృష్ణకుమార్ పిడుగుపాటుతో కాలిన గాయాలతో మృతి చెంది ఉండడం కనిపించడంతో ఒక్కసారిగా గుండెలవిసేలా రోదించారు. మృతుని తండ్రి సమ్మయ్య గ్రామంలో సుంకరిగా పని చస్తుండగా, కృష్ణ కుమార్ కు భార్య మౌనికతో పాటు ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. ఈ విషయం గ్రామస్తులు పోలీసులకు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని సందర్శించి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కృష్ణకుమార్ మృతితో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## మంచినీటి సహాయకులకు ట్రైనింగ్



వాయిస్ టుడే:ఇబ్రహీంపట్నం ప్రతినిధి సెప్టెంబర్ : 24 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం,మెట్ పల్లి మండలాల గ్రామీణ మంచి నీటి సహాయకుడు ట్రైనింగ్ లో భాగంగా మొదటి రోజు హాండ్ పుంపు రిపేరు పైన ప్రతి గ్రామ నుండి వచ్చినటు వంటి గ్రామ నీటి సహాయకులకు మెట్ పల్లి మండల ఆఫీసు నందు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీడీవో చంద్రశేఖర్, మెట్ పల్లి ఎంపీడీవో రామ కృష్ణ, ఎంపివో మహేశ్వర్ రెడ్డి,మిషన్ భగీరథ డిఈలు ఆనంద్ ప్రేమ్, ఏఈలు అఖిల్ ,రాజేందర్,మల్లేష్, జ్ఞానేశ్వర్ లు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ ఏరియాలో వైద్య శిబిరం నిర్వహించిన డా. చందన




జమ్మికుంట సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే): మంగళవారం రోజున జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అర్బన్ ఏరియా లోని జమ్మికుంట -1 సబ్ సెంటర్ పరిధిలోని 27 వ వార్డ్ ఎంప్లాయిస్ కాలనీలో డాక్టర్ చందన, ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఐదుగురు జ్వర పీడితులను గుర్తించి వారి రక్త నమూనాలను సేకరించి వ్యాధినిర్ధారణ కొరకు ల్యాబ్ కి పంపించారు. వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంను హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు పరిశీలించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ చందన, సూపర్ వైజర్ రత్నకుమారి, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం లు సాజీదా పర్వీన, రాధ మరియు ఆశాకార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటానికి బీఆర్ఎస్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది

**బాధిత కుటుంబాలకు అండగా ఉంటా - హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**వర్షంలోనూ ఆగని చెక్కుల పంపిణీ**





జమ్మికుంట సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి ఆపద ఎదురైన, వారి సమస్యల కోసం ఏ పోరాటైనకైనా బీఆర్ఎస్ పార్టీతోపాటు తాను కూడా సిద్ధంగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట అర్బన్, జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలు వల్ల అనారోగ్యంతో చికిత్స పొందిన బాదిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా బాధితులకు కొంత ఆర్థిక భరోసాగా ఉంటుందని, బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యేగా తాను ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఎవరైనా ఎలాంటి రోగానికైనా ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స అందించేలా ప్రభుత్వం మార్పులు చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఎల్లప్పుడు ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్వయంగా గడపగడపకు తిరుగుతూ చెక్కులు పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. జమ్మికుంట అర్బన్ లో 43 కుటుంబాలకు 12,26,500 విలువ గల చెక్కులతో పాటు జమ్మికుంట రూరల్ లో 45 కుటుంబాలకు 10 లక్షల 70000 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, కౌన్సిలర్ మొలుగు దిలీప్, ఇతర కౌన్సిలర్ లు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీలో భాగంగా గడపగడపకు తిరుగుతూ చెక్కులు పంపిణీ చేస్తున్న తరుణంలో హఠాత్తుగా వర్షం మొదలైంది. ఒకవైపు జోరుగా కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ప్రజలకు చెక్కుల పంపిణీ చేయాలని దృఢ నిశ్చయంతో వర్షంలోనూ ఇంటింటికి తిరిగి చెక్కుల పంపిణీ చేశారు. వర్షంలోనూ చెక్కుల పంపిణీ చేయడం చూసిన ప్రజలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని లీడర్ అంటే ఇలా ఉండాలంటూ అభినందించారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పని చేసా: యాదగిరి శేఖర్ రావు




కరీంనగర్ సెప్టెంబర్ 24(వాయిస్ టుడే)విజ్ఞాన గని ఉపాధ్యాయుడు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీగా యాదగిరి శేఖర్ రావును గెలిపిద్దాం ఉపాధ్యాయుల సన్మాన సమ్మేళనంలో ప్రైవేటు ఉపాధ్యాయుల ప్రతిజ్ఞ ఇట్టి కార్యక్రమాన్నిపురస్కరించుకొని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం చేయటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను అందించడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ అనేక బడ్జెట్ పాఠశాలలు నిరంతర కృషి చేస్తున్నాయని ఎలాంటి ఆధారం లేని అనేకమంది గ్రాడ్యుయేట్స్ ని ఉపాధి కల్పించడంలో ప్రైవేట్ పాఠశాలలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి వీరికి హెల్త్ కార్డ్స్ తో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ 10 లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం సంరక్షణ చట్టం చేయాలి అనిఈఎస్ఐ మరియు విద్యా సుంకం విద్యాసంఖం ద్వారా ప్రీమియం కట్టాలని ఈ సౌకర్యాలను ప్రభుత్వాలు కల్పించాలని సీనియారిటీ ఉన్న ఉపాధ్యాయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు ఈరోజు సమాజానికి శాసనసభల కి రాజ్యసభలకు ఉన్నత విలువలతో కూడినటువంటి గ్రాడ్యుయేట్స్ రావాలి అని అలా వచ్చి నిలబడిన వారికి అందరూ ప్రోత్సహించాలని తెలియజేశారు ఆల్ ఇండియా ప్రిన్సిపల్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ సెక్రెటరీ డాక్టర్ ఏ జోష్ణ రావు మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విధివిధానాలు క్రమశిక్షణ నర్సరీ నుండి ఉండే చిన్నారి పిల్లలకు ఓపికతో కూడినటువంటి విద్యను అందించడంలో ప్రైవేట్ స్కూళ్లలో కోకొల్లలుగా ఉన్నారని తెలియజేశారు వారి అసోసియేషన్ ద్వారా ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకు బహుమతులు అందిస్తామని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి సిరిసిల్ల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముసుకు తిరుపతిరెడ్డి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సిద్దయ్య సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మాజీ అధ్యక్షులు సుభాష్మామరియు 13 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు కరీంనగర్ మెదక్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లా నుంచి వచ్చినటువంటి కరస్పాండెంట్లు వివిధపాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కురుబ గుడికట్ల పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలి

### కురువ సంఘం జిల్లా అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య

అనంత పురం సెప్టెంబర్ 24 వాయిస్ టుడే : కనకదాస కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో కురుబ సంఘం అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య మాట్లాడుతూ కురుబ గుడికట్ల పూజారప్ప లకు వెంటనే ఏ విధంగా అయితే క్రైస్తవ పాస్టర్లకు మసీదు లోని మౌజాన్లకు గౌరవేతనం ఇస్తున్నారో అదేవిధంగా ఎంతో కష్టపడి పరమ నిష్టాగరిస్తులై దేవుని సేవలో నిమగ్నమై , ఎటువంటి ఆదాయము లేని కురుబ గుడికట్ల పూజారప్ప ల కు వెంటనే గౌరవ వేతనం 10,000 నెలకు ఇవ్వాలని విన్నవించడం జరిగినది. ఈ విషయంపై త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలవాలని ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆవుల కృష్ణయ్య కోశాధికారి చిత్ర సీనయ్య రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిరుతల విఠల్ గౌడ్ , రాష్ట్ర నాయకులు బండి ఆదినారాయణ , జిల్లా కార్యదర్శి దివిటీ సోమశేఖర్ నీల్ల పాల రాజగోపాల్, బండి శేఖర్ , పావురాల జగదీష్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## తిరుపతి లడ్డు ప్రపంచంలోనే ఒక చరిత్ర

### హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పది సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు



వాయిస్ టుడే సెప్టెంబర్ 24 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ అన్ని లడ్డులలో తిరుపతి లడ్డుకు ఉన్న ప్రాముఖ్యత ప్రపంచంలో దేనికి లేదంటే అతిశయోక్తి కాదు అని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు పత్రికా ముఖంగా మాట్లాడుతూ భక్తులు భక్తిశ్రద్ధలతో మహా ఇష్టంగా స్వీకరించే ప్రసాదాల్లో తిరుపతి లడ్డూదే తొలిస్థానం అన్నారు. కోట్లాది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి లడ్డును నలుగురికి పంచి తాము స్వీకరించే భక్తుల నమ్మకాన్ని నేడు కొల్లగొట్టారన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం తగిన శిక్ష విధిస్థాడన్నాడు. హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదన్నారు. నేడు హిందూ సమాజం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సత్కారం



భద్రాచలం, సెప్టెంబర్ 24 (వాయిస్ టు డే): భద్రాచలం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ మంగళవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నూతన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నీ మర్యాదపూర్వకంగా కలిసారు. శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జ్ఞాపికను, లడ్డు ప్రసాదం అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో నల్లపు దుర్గాప్రసాద్ తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ డాక్టర్ రవికుమార్, తిరుమల, బానోత్ వెంకటేష్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టర్ వంశీ ని అభినందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్

### రూ. 30 వేల చెక్కు అందచేత



భద్రాచలం సెప్టెంబర్ 24 (వాయిస్ టు డే ). అంతర్జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ లో ప్రతిభ చాటిన భద్రాద్రి ఏజెన్సీ వాసి మొడెం వంశీ ని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు అభినందించారు. హైదరాబాదులో వంశీకి చైర్మన్ 30 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెయిట్ లిఫ్టింగ్ లో రాణిస్తున్న వంశీ రాబోయే కాలంలో మరిన్ని పతకాలు దేశానికి తేవాలని ఆకాంక్షించారు. మారుమూల భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి వెయిట్ లిఫ్టింగ్ లో పతకం సాధించడం నిజంగా ఏజెన్సీకి గర్వకారణం అన్నారు. వసుధ ఫౌండేషన్ ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లోని నిరుపేదలకు విద్యా, వైద్య రంగాల్లో చేయూత అందించడం జరుగుతోందని చైర్మన్ మంతెన వెంకటరామరాజు తెలిపారు. రాబోయే రోజుల్లో సైతం తమ సంస్థ ద్వారా విద్యా, వైద్య రంగాలతో పాటు క్రీడారంగంలో రాణించే ప్రముఖులకు ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందన్నారు.

# శాతవాహనలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




కరీంనగర్ సెప్టెంబర్ 24(వాయిస్ టుడే)జాతీయ సేవా పథకం సెల్ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలో భాగంగా కరీంనగర్ లోని అన్ని కళాశాలల వాలంటీర్లు యూనివర్సిటీ ఆవరణలో స్వచ్ఛభారత్ చేసి 'సింగిల్ యూస్ ప్లాస్టిక్' ని సేకరించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో ఆవిర్భావ వేడుకలను ముఖ్య అతిథి రిజిస్ట్రర్ ఆచార్య యం. వరప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ దేశ సేవలో ముందు ఉండేదే జాతీయ సేవా పథక సేవకులని వీరు జాతి పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలని యువతతో సాధ్యం కానిది ఏదీ లేదని మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ప్రతిజ్ఞ వాలంటీర్లతో చేయించారు.

కార్యక్రమ అధ్యక్షులు మరియు జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మనోహర్ జాతీయ సేవా పథకం వివిధ కార్యక్రమాలను వాటి యొక్క ప్రయోజనాలను తెలిపి వాలంటీర్లు మానవసేవే మాధవసేవ అన్న సూక్తితో ముందుకు సాగాలని సామాజిక సేవలో ముందుండాలని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాఫర్ మాట్లాడుతూ విద్యార్థులు సేవా భావంతో పాటు పరిసరాల పరిశుభ్రత మరియు కచ్చితంగా వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకోవడానికి ముందుండాలని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకము ఉన్నతమైన ఆశయాలతో ఏర్పడిందని దీని ఆశయాలను లక్ష్యాలను వాలంటీర్లు ముందుకు తీసుకువెళ్లాలని ప్రోత్సహించారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయంతి మాట్లాడుతూ జాతీయ సేవా పథకం అంటేనే నా కోసం కాదు నీకోసం అనే నినాదం అని వాలంటీర్లు దీన్ని గుర్తించుకొని సమాజ సేవలో నిమగ్నం అవ్వాలని పిలుపునిచ్చారు. కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ వాలంటీర్లు సమాజసేవ మాత్రమే కాకుండా మనోవిజ్ఞాన విషయాలను మరియు శాస్త్ర సాంకేతిక విషయాలను నేర్చుకోవడం పై కూడా శ్రద్ధ పెట్టాలని జాతీయ సేవా పథకంలో ఇవన్నీ భాగం అని అన్నారు. ఆచార్య సూరేపల్లి సుజాత మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలు అనేక రకాల వ్యాధులపై వాలంటీర్లు విస్తృతమైన ప్రచారం చేయాలని అన్నారు. సుమారు 450 మంది వాలంటీర్లు వివిధ కళాశాల నుండి వచ్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు డాక్టర్ తిరుపతి, డి విజయ ప్రకాశ్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ సునీత జిల్లాలోని వివేకానంద కళాశాల నుండి మహేష్ ఉమెన్స్ కళాశాల నుండి డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ మొగిలి, డాక్టర్ స్రవంతి, చొప్పదండి కళాశాల నుంచి సబితా రాణి అల్ఫోర్స్ కళాశాల నుండి అనిల్ అక్షయ కళాశాల నుంచి రమేష్, గవర్నమెంట్ జూనియర్ కళాశాల నుంచి ప్రేమ్ సాగర్ మరియు వివిధ కళాశాలల ప్రోగ్రాం ఆఫీసర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## చట్ట పరిధిలోనే ప్రశాంతమైన జీవితం

### మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు సత్యం గౌడ్

హుజూరాబాద్ సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే): చట్ట పరిధిలో మెదులుతేనే ప్రశాంతమైన జీవితం గడపవచ్చునని మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు వ్యక్తిత్వ వికాస నిపుణులు, ప్రజాకవి రచయిత సామాజికవేత్త తత్వవేత్త నాగుల సత్యం గౌడ్ పేర్కొన్నారు. దీనికన్నా ముందు ఇటీవల సిఐగా నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సత్యం గౌడ్.. హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, బొకేను అందజేసి, పట్టు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ ... శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు వ్యవస్థ ఫ్రెండ్లీ పోలీస్ ఏర్పర్చి, ప్రజలకు చేరువై , వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, శాంతిభద్రతల విషయంలో పోలీస్ పాత్ర అత్యంత కీలకమైంది అన్నారు. పోలీసు వృత్తినే దైవంగా నమ్మి, తమ వృత్తి ధర్మాన్ని సంపూర్ణంగా నిర్వర్తిస్తూ, వారి కర్తవ్య నిర్వహణలో తమ వంతు పాత్రను సంపూర్ణముగా పోషిస్తూ, సమాజంలో శాంతి భద్రతలు కాపాడుతున్నారన్నారు. ప్రతి భారత పౌరుడు అంటరాని స్వార్థాన్ని వీడి, మనస్సాక్షికి కట్టుబడి, మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటూ, విలువైన వీరులుగా ఎదగాలన్నారు. స్వార్థం వీడిన ప్రతి మనిషి మహాత్ముడు మహనీయుడనని సత్యం గౌడ్ పిలుపునిచ్చారు. యువత విద్యార్థులు ప్రేమ పేరిట తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని, చదువుతోటే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, సమాజానికి విద్యార్థులే మూల స్తంభాలని సత్యం పేర్కొన్నారు. యువత విద్యార్థులు ప్రయోగకులై దేశభక్తిని పెంపొందించుకుంటూ దేశ రక్షణలో సిపాయిలు కావాలన్నారు. ప్రతి ఒక్కరు సేవ భావాన్ని పెంపొందించుకొని సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరు ధన కాంక్షను వీడి నిజాయితీగా మెధులుతూ, నిత్యజీవితంలో నిత్యం నిస్వార్థంగా జీవించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం, మాల మహానాడు కరీంనగర్ ఇన్చార్జి వర్కర్ తగురు స్వామి తదితరులు పాల్గొన్నారు.



## నేటి బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ విజయవంతం చేయండి

**జిల్లాలోని బిజెపి, వివిధ మోర్చాల బాధ్యులందరూ తమ పోలింగ్ బూత్ పరిధిలో సభ్యత్వ నమోదు చేపట్టండి**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

కరీంనగర్ సెప్టెంబర్ 24(వాయిస్ టుడే) దేశవ్యాప్తంగా 25వ తేదీ బుధవారం రోజున మెంబర్షిప్ డ్రైవ్ చేయాలని పార్టీ అధినాయకత్వం నిర్దేశించిందని, జాతీయ పార్టీ పిలుపుమేరకు జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లాలోని బిజెపి , వివిధ మోర్చా బాధ్యులందరూ తమ బూత్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం, కరీంనగర్ పట్టణంలోని పలు డివిజన్లోని పోలింగ్ బూత్ లలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పర్యటించి, సభ్యత్వ నమోదుపై స్థానిక బిజెపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియపై బిజెపి జాతీయ నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్రంలో 50 లక్షల సభ్యత్వం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ముఖ్యంగా సభ్యత్వ నమోదు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి వెళ్లి అన్ని వర్గాల నుండి సభ్యత్వాలు స్వీకరించాలని ఆయన సూచించారు. ప్రతి పోలింగ్ బూత్ లో పెద్ద మొత్తంలో సభ్యత్వ నమోదు చేపట్టాలన్నారు. బుధవారం రోజున పార్టీ శ్రేణులంతా సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టాలని, రాష్ట్రంలోనే జిల్లాను నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, నాయకులు తిరుపతి రెడ్డి, అరుణ్, అనిల్, తనుకు సాయి, దేవి శెట్టి నవీన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ (AAP) ఎంపీ సంజయ్ సింగ్‌నీ స్వాగతం పలికిన నిర్మల్ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్



నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 24: నిర్మల్ జిల్లాకు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు శంషాబాద్ ఎయిర్పోర్ట్ లోపార్టీ ఎంపీ సంజయ్ సింగ్ రావడం జరిగింది దీంతో నిర్మల్ జిల్లా తరఫున ఎంపీ ఘనంగా స్వాగతం పలకడం కొరకు పలువురు నాయకులు శంషాబాద్ ఏర్పాటుకు వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా హైదర్ మాట్లాడుతూ అరవింద్ క్రేజీవాల్ బయటకు రావడం శుభ పరిమాణం అని అన్నారు ఢిల్లీలో మరొకసారి అధికారంలోకి రాబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు రానున్న కాలంలో ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండండి అన్నారు నిర్మల్ జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలను ఎంపీ నీ పిలవడం జరిగింది అని తెలిపారు మరిన్ని ఉద్యమాలు చేయాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దిది సుధాకర్ కూడా పాల్గొన్నారు నిర్మల్ జిల్లాలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలు వివరించడం జరిగిందని పార్టీ శ్రేణులు మరింత కష్టపడి అవినీతి అక్రమాలపై పోరాడాలని పిలుపునిచ్చారు నాయకులను ,అభినందనలు తెలిపారు రానున్న కాలంలో స్థానిక ఎన్నికలలో పోటీ చేయాలని సూచనలు ఇవ్వండి జరిగింది అన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 25 సెప్టెంబరు 2024



## జూనియర్ కళాశాల సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ తెల్లంకు వినతి

భద్రాచలం, సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే): భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సిబ్బంది మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం కు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి కళాశాల సంబంధించిన సమస్యలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాక్టికల్ బిల్డింగ్ కోరకు, ల్యాబ్ పరికరాలు, గ్రంధాలయం లోకి పుస్తకాలు తదితర అవసరాలు గురించి ఎంఎల్ఏ కి కాలేజీ సిబ్బంది వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో ఈ విషయమై చర్చించారు. కళాశాలకు కావాల్సిన అవసరాల ను మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్య జిల్లా నోడల్ ఆఫీసర్ హెచ్.వెంకటేశ్వర రావు, ఇంచార్జి ప్రిన్సిపాల్ డి. సుధాకర్ రెడ్డి, లైబ్రేరియన్ కె. గరుడా చలం, సీనియర్ అసిస్టెంట్ బి. రత్న, ల్యాబ్ అసిస్టెంట్ చిన్న వెంకట నారాయణ పాల్గొన్నారు.



## అమాయకుల భూమిని ఆక్రమించిన బైరగోని భానుగౌడ్‌కు సిపిఎంను విమర్శించే అర్హత లేదు

వాయిస్ టుడే సెప్టెంబర్ 24 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా చేర్యాల అధికార కాంగ్రెస్ పార్టీని అడ్డుపెట్టుకొని భూదాన్ భూములను, వెంచర్ భూములను, అమాయకుల భూములను కాజేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నరని ఈ భూములను ప్రభుత్వానికి అప్పగించాలని కొమ్మూరి ప్రతాపరెడ్డి చేస్తున్న అవినీతిని వాస్తవాలను సిపిఎం పార్టీ విమర్శిస్తే నీతి, నిజాయితీతో నిస్వార్ధంగా ప్రజల కోసం పోరాడుతున్న సిపిఎం నాయకుల మీద బురద చల్లే ఆరోపణలు చేయడం మానుకోవాలని,ఇది మీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అని మీరు చేసిన ఆరోపణలు నిరూపించాలని నిరూపించలేని పక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలని ఇప్పటికైనా కొమ్మూరు ప్రతాపరెడ్డి ఆక్రమించిన భూదాన్ భూమిని ప్రభుత్వానికి అప్పగించాలని, ఎలాంటి అనుమతులు లేకుండా దేవాదుల కాలువ పై చేసిన ఇంటి నిర్మాణాన్ని,984 985 987 సర్వే నంబర్లలోని వెంచర్ లో10 శాతం భూమిని మునిసిపాలిటీకి అప్పజెప్పకుండా సబ్ రిజిస్టార్ ను బెదిరించి అమ్ముకుంటున్న దానిని నిరూపించేందుకు మా నాయకులు సిద్ధంగా ఉన్నారని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు రేపాక కుమార్, ముస్త్యాల సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి గుండ్ర రవీందర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ముస్త్యాల గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేపాక కుమార్, గుండ్ర రవీందర్ లు మాట్లాడుతూ బైరగోని భాను గౌడు ముస్త్యాల గ్రామంలో అవినీతికి,అక్రమాలకు పాల్ప డుతున్న వ్యక్తి ముస్త్యాల గ్రామానికి చెందిన నిరుపేద ఆవుసుల వెంకటేశం కు చెందిన మూడెకరాల భూమిని ఆక్రమించుకొని అక్రమంగా అనుభవిస్తున్నది నిజము కాదా, ఈ మధ్యకాలంలో చేర్యాల మార్కెట్ డైరెక్టర్ పదవిని 4 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది నిజం కాదా, గ్రామంలో రియల్ బ్రోకరు గా వ్యవహరిస్తూ అనేకమంది అమాయకుల నుండి డబ్బులు కాజేస్తున్నది నిజము కాదా ఇలాంటి నీచ మైన పనులు గ్రామంలో చేస్తూ కమ్యూనిస్టులను విమర్శించే నైతిక అర్హత లేదని సిపిఎం సిద్ధాంతానికి కట్టుబడి ఉండి నిరంతరం ప్రజా సమస్యల పట్ల స్పందిస్తు పేదల పక్షాన న్యాయంగా పోరాడుతున్న సిపిఎం నాయకులను, చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావోను విమర్శించే నైతికత, అర్హత నీకు లేదని ఇప్పటికైనా నీ వక్ర బుద్ధి నీ మార్చుకొని అమాయకులైన ఆవు సుల వెంకటేశం వద్ద ఆక్రమించిన భూమిని వారి కుటుంబానికి అప్పగించాలని లేనిపక్షంలో ప్రజలే మీకు బుద్ధి చెప్పే రోజు వస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతకింది దానయ్య, యాదారం బ్రహ్మయ్య, కర్ణ కంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 24: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సూచించారు. జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని తెలిపారు. కోర్టు ఆవరణలో ఉన్న చెత్తను న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తొలగించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని ఆయనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం గాంధీ జయంతి సందర్భంగ జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించుకోవడం మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, ఏపీపీలు పివిడి లక్ష్మి, ఎన్.లావణ్య, విశ్వశాంతి, నాగలక్ష్మి, లాడ్స్ ఊట్కూరు పురుషోత్తమరావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరరావు, ఏపూరి బాబురావు, కటికం పుల్లయ్య అనుబ్రోలు రాంప్రసాదరావు, పిట్టల రామారావు, మల్లెల ఉషారాణి, మెండు రాజమల్లు, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఉద్యోగులు రామిశెట్టి రమేష్, లగడపాటి సురేష్, మీనా కుమారి, ప్రమీల, కృష్ణకుమారి, యాధా రమణ, దీకొండ రవి, ఉష, సిస్టమ్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డెకాయిటీ కేసులో 5 గురు దొంగలు అరెస్ట్

**కేసులో కీలక సంచారం ఇచ్చిన అటో డ్రైవర్‌కు సన్మానం చేసిన ఎస్పి**

**– మేళ్లచెరువు PS పరిధి డెకాయిటీ దొంగతనం కేసును ఛేదించిన కోదాడ రూరల్ సర్కిల్ పోలీసులు**

**దొంగల నుండి రూ.1.62 లక్షల విలువగల 6.5 తులాల భంగారం, 12000 వేల విలువగల 30 తులాల వెండి, రూ.3.5 లక్షల విలువగల నేరానికి వాడిన ఇన్నోవా కారు, రూ.75 వేల విలువ 5 మొబైల్స్ స్వాదినం**

**మొత్తం రూ.6 లక్షల 38 వేల విలువ సీజ్ చేయడం జరిగినది.**

**5గురు నింధితులను రిమాండ్‌కు తరలించడం జరిగినది. ఏ6 పరారీలో ఉన్నాడు**



వాయిస్ టుడేన్యూస్/ మేళ్లచెరువు ప్రతినిధి: సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మేళ్లచెరువు మండలం వెల్లటూరు కాలనీలో గత 19 తేదీన తెల్లవారుజామున జరిగిన దొంగతనం చేదించిన పోలీసులు కేసులో కీలక సంచారం ఇచ్చిన సాధారణ పౌరుడు ఆటో డ్రైవర్ కు సన్మానం చేసిన ఎస్పీ నేరాల నియంత్రణ, శాంతి భద్రతల రక్షణలో పౌరులు భగస్వామ్యం కావాలి.

సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా పోలీసు కార్యలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశం నంధు కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ . ఇలాంటి కేసులు గత కొన్ని సంవత్సరాలుగా నమోదు కావడం లేదు, ఈ కేసుకు సంభందిని సైంటిఫిక్ ఆధారాలతో ముందుకు వెళ్ళి వేగంగా నింధితులను గుర్తించి కేసు ఛేదించడం జరిగినది అని భాగా పని చేసిన సిబ్బంది అందరికి ఎస్పీ గారు ప్రశంషా పత్రాలు అందించి అభినందించడం జరిగినది. ఈ కేసు చెదనలో కోదాడ సబ్ డివిజన్ పోలీసులతో 7 బృందాలు ఏర్పాటు చేయడం జరిగినది అని ఎస్పి గారు తెలిపినారు.

**కేసు వివరాలు:** మేళ్లచెరువు శివారు వెల్లటూరు కాలనీ గ్రామం నందు 19వ తేదీన తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఐదుగురు దొంగలు తమ్మిశెట్టి వెంకయ్య అనే బ్రిక్స్ వ్యాపారి ఇంట్లో తల్లుపు ఇనుప ప్లేట్ కట్ చేసి బలంగా పగలగొట్టి అక్రమంగా ప్రవేశించి వారి వద్ద ఉన్న ఆయుధాలతో వెంకయ్యను మరియు ఇద్దరు కూతుర్లను బెదిరించి వారిపై ఉన్న 6.5 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలు, రూ.50వే ల రూపాయల డబ్బు దొంగతనం చేసినారు. దీనిపై ఇంటి యజమాని తమ్మిషెట్టి వెంకయ్య ఫిర్యాదు మేరకు మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ నందు నేరం సంఖ్య 165/2024, సెక్షన్ 310(2), 333, 127(2) భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారం డేకాయిటి దొంగతనం కేసు నమోదు చేసి విచారణ చేయడం జరిగినది. జిల్లా ఎస్పీ, అధనపు ఎస్పీ, కోదాడ డిఎస్పి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దొంగల కోసం అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డివిజన్ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, ఆద్వర్యంలో 7 పోలీసు బృందాలు ఏర్పాటు చేయడం జరిగినది. కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, తన సిబ్బందితో అనంతగిరి పోలీసు స్టేషన్ పరిధిలో ఖమ్మం వెళ్ళే జాతీయ రహదారి 365 పై శాంతినగర్ వద్ద మంగళవారం ఉదయం వాహనాలు తనిఖీ చేయుచుండగా అనుమానంగా వస్తున్న ఇన్నోవా కారును గుర్తించి తనిఖీ చేసి కారులో కూర్చున్న 5 గురు వ్యక్తుల ను గుర్తిచారు, వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఏ1 వేమవరపు నాగరాజు, ఏ3 వేమవరపు పుల్లారావు, ఏ4 బిక్షాలు, నల్గొండ జిల్లాకు చెందిన ఏ2 రమావత్ మాత్రు, నాగూర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఏ5 చిక్కల అంజనేయులు లను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగినది. విచారణ లో భాగంగా వీరు మేళ్లచెరువు శివారు వెల్లటూరు గ్రామంలో ఇటుకల వ్యాపారి ఇంట్లో కత్తులతో బెదిరించి దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించడం జరిగినది. వీరి నుండి రూ.1,62,250/- రూపాయల విలువగల 6.5 తులాల బంగారం అభరణాలు,రూ.12000/- వేయిల విలువగల 30 తులాల వెండి, రూ.38250/- రూపాయల డబ్బు, నేరానికి ఉపయోగించిన రూ.3,50,000/- విలువగల ఇన్నోవా కారు,రూ.75,000/- విలువ 5 మొబైల్స్,దొంగతనానికి ఉపయోగించిన 5 కత్తులు, 2 జతల చేతి గ్లౌజులు, మాస్క్ లు సీజ్ చేయడం జరిగినది.

ఏ1 నాగరాజుకు మల్లారెడ్డిగూడెం లో బంధువులు ఉన్నారు. నాగరాజు గతంలో మల్లారెడ్డిగూడెం లో భందువుల పెళ్లికి వచ్చివెళ్ళేటప్పుడు మార్గం మద్యలో మేళ్లచెరువు నందు కోళ్ళు అమ్ముతున్న %ా%6 వేముల వెంకటేశ్వర్లు (మిర్చి విత్తనాల వ్యాపారి) వద్ద కోళ్ళు కొనే సమయంలో పరిచయంఏర్పడి ఇద్దరు స్నేహితులయ్యారు, ఏ1 నాగరాజు డ్రైవర్ కావడం వల్ల వ్యాపారం గురించి వెంకటేశ్వర్లు తో మాట్లాడేవాడు. నాగరాజు కు డబ్బు అవసరం ఉన్నందున విషయాన్ని ఏ6 వెంకటేశ్వర్లుకు తెలుపి ఏదైనా దొంగతనానికి పాల్పడాలని నిశ్చయించుకుని, సహాయం చేయాలని వెంకటేశ్వర్లు ని అడగగా మేళ్లచెరువు శివారు వెల్లటూరు గ్రామంలో ఉన్న బ్రిక్స్ వ్యాపారి తమ్మిశెట్టి వెంకయ్య ఇంట్లో దొంగతనం చేస్తే 30 లక్షల వరకు డబ్బు దొరుకుతుందని తెలిపినాడు. పథకం ప్రకారం ఏ6 వెంకటేశ్వర్లు చెప్పిన విధంగా నింధితులు ఐదుగురు ఏ2 రమావత్ మాత్రు తన స్నేహితుని వద్ద తెచ్చిన ఇన్నోవా కారులో వచ్చి బ్రిక్స్ వ్యాపారి తమ్మిశెట్టి వెంకయ్య ఇంటి తలుపుకు ఉన్న ఇనుప రేకు తొలగించి, బలంగా పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో నిద్రిస్తున్న వెంకయ్యను, అతని ఇద్దరి కూతుళ్లను కత్తులతో బెదిరించి 6.5 తులాల భంగారం, 30 తులాల వెండి, 50 వేల రూపాయల డబ్బు దొంగిలించారు. ఇంట్లో వారు ఇవ్వరికీ సమాచారం ఇవ్వకుండా ముందుగా ఇంట్లో వారి 4 మొబైల్స్ ను తీసుకుని, దొంగతనం పూర్తి అయినాకా ఇంటి బయట పడేసి వెళ్ళినారు. దొంగతనం చేసి వెళ్ళేటప్పుడు ఇంటి బయట నుండి డోర్ కు బేడెం పెట్టి వెళ్ళినారు. ఇంట్లో వారు వెంకయ్య కూతురు ఇంట్లో ఉన్న మరో ఫోన్ తో పక్కింటి వారికి సమాచారం ఇవ్వగా వారు 100 కు ఫోన్ చేసి పోలీసులకు సంచారం ఇవ్వడం జరిగినది. కేసులో ఉపయోగించిన ఇన్నోవా కారు డిల్లీ రిజిస్ట్రేషన్ తో కూడినది, ఇది టోల్ ప్లాజా వద్ద కూడా గుర్తించడం జరిగినది.

ఈ కేసులో కీలక సమాచారం ఇచ్చిన సాదారణ పౌరుడు ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారం ఈ కేసు చెదనలో చాలా ఉపయోగపడినది. సమాచారం ఇచ్చిన ఆటో డ్రైవర్ ను ఎస్పీ అధికారుల సమక్షంలో సన్మానించారు. నేరాలకు సంభందించి పౌరుల బాద్యతగా సమాచారం ఇవ్వాలి, నేరాల నియంత్రణలో, శాంతి భద్రత ల రక్షణలో ప్రజల బగస్వామ్యం చాలా ముఖ్యమైనది అని ఎస్పీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఏ1 వేమవరపు నాగరాజు, ఏ2 వేమవరపు పుల్లారావు, ఏ4 బిక్షాలు బందువులు.

ఏ 2 రమావత్ మాత్ర, ఏ5 చిక్కల అంజనేయులు స్నేహితులు. ఏ1 నాగరాజు, మెల్లచెరువు కు చెందిన ఏ6 స్నేహితులు.

**నింధితులపై గత నేర చరిత్ర..**

నిందితులుఏ1 పై ఆంధ్రాలో కంచికలచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో లో ఇసుక అక్రమ రవాణా కేసు, వీర్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం తరలింపు కేసు, ఖమ్మం జిల్లా మధిర టౌన్ లో దొంగతనం కేసులు ఉన్నాయి.

నిందితుడు ఏ2 పై రాచకొండ కమిషనరేట్ పరిధి మీర్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు దొంగతనం కేసులు ఇబ్రహీంపట్నం ఉప్పల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కొక్క దొంగతనం కేసు నల్గొండ జిల్లా చింతపల్లి పరిధిలో రెండు దొంగతనం కేసులు మొత్తం ఏడు కేసులు ఉన్నాయి. కేసులో భాగా పని చేసిన అధనపు ఎస్పీ నాగేశ్వర రావు, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సీఐ రజిత రెడ్డి, మేళ్లచెరువు ఎస్సై పరమేష్, అనంతగిరి ఎస్సై నవీన్, కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, చింతలపాలెం ఎస్సై సైది రెడ్డి, సిసిఎస్ సిబ్బందిని, ఐటి సెల్ సిబ్బందిని, సబ్ డివిజన్ టెక్నికల్ టీం సిబ్బందిని ఎస్పీ అభినందనచి రివార్డ్స్ అందించారు.

ఈ ప్రెస్ మీట్ నందు ఎస్పీ తోపాటుగా జిల్లా అధనపు నాగేశ్వరరావు, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ CI రజిత రెడ్డి, మేళ్ళచెరువు SI పరమేష్, అనంతగిరి SI నవీన్, కోదాడ రూరల్ SI అనిల్ రెడ్డి, టెక్నికల్ టీం సిబ్బంది ఉన్నారు.

## నవ ఒకేషనల్ ఇన్స్టిట్యూట్ ద్వారా యోగ్యతా పత్రాల ప్రధానం




కొత్తగూడెం, సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే): పాల్వంచలోని నవ ఒకేషనల్ ఇన్స్టిట్యూట్ లో శిక్షణ పొందిన వారికి మంగళవారం యోగ్యతా పత్రాలు ప్రధానం చేశారు. నవ లిమిటెడ్ పాల్వంచ వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. నవ ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ నందు వెల్డర్, ఫిట్టర్, ఆర్ అండ్ ఏసీ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు యోగ్యత పత్రాలు అందజేశారు. కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా భద్రాద్రి జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటేశ్వర చారి మాట్లాడుతూ నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వృత్తి విద్యా శిక్షణ కేంద్రం ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు గొప్ప వరమని అన్నారు. ఈ అవకాశం ఉపయోగించుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆయన కోరారు. నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ సి. ఎస్ .ఆర్ .శ్రీ ఎం. జి. ఎం ప్రసాద్ మాట్లాడుతూ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ఇప్పటివరకు 1711 మందికి పైగా వివిధ కోర్సులు శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు వీరికి సింగరేణి, కేటీపీఎస్, బీహెచ్ఈఎల్ వంటి ప్రముఖ సంస్థలలో ఉద్యోగాలు లభించినట్లు. చెప్పారు. కిర్బీ బిల్డింగ్స్ , ఎంటార్ , హెరిటేజ్ మొదలైన ప్రైవేట్ సంస్థలలో కూడా ఉద్యోగ అవకాశాలు లభించాయని అన్నారు. ఫిట్టర్ లో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థి మహమ్మద్ వహీదా?న్ మాట్లాడుతూ తనకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడిందని అన్నారు. శిక్షణానంతరం ఎంటార్ కంపెనీలో నెలకు 12 వేల వేతనంతో ఉద్యోగం లభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో హెడ్ హెచ్ ఆర్ సి .ఎం . శంకరయ్య, జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ నాగరాజశేఖర్, సి.హెచ్ శ్రీనివాసరావు , యు. ఎస్ .ఎన్. శర్మ , రామకృష్ణ , రాజేందర్, బిన్ను, సాయి, శ్రావణ్, శ్యాం, శిరీష, అలీ పాల్గొన్నారు.

## చెరువులో మునిగి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 24: నవాబుపేట: చేపల కోసం వెళ్లిన వ్యక్తి చెరువులో మునిగి మృతి చెందిన సంఘటన గురుకుంట చెరువులో చోటు చేసుకుంది.సంఘటన వివరాలు ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం కొందుర్గు మండలం తంగెలపల్లి గ్రామానికి చెందిన చెక్కల ఆంజనేయులు (35) తో పాటు అదే గ్రామానికి చెందిన కమ్మరి బ్రహ్మయ్య ఇద్దరు కలిసి సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గురుకుంట చెరువులో చేపల కోసం వచ్చి చేపలు పడుతుండగా ఆంజనేయులు మునిగిపోయారు అని వెంటనే వచ్చిన కమ్మరి బ్రహ్మయ్య చూసి ఆంజనేయులు భార్య మంగమ్మకు సమాచారం అందించినట్లు తెలిపారు.మంగళవారం గ్రామస్థులు బందువులు అక్కడికి వెళ్ళి గాలింపు చర్యలు చేపట్టగా ఆంజనేయులు మృతదేహాన్ని బయటికి తీసి అతని భార్య మంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ అంజన్న దర్శనం



జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం గురువాయిగుడుం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో తెల్లవారుఝామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాతసేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తమలపాకులతో విశేష పూజలు జరిగాయి. మంగళవారం కావడంతో దర్శనాలకు విచ్చేసిన భక్తుల హనుమద్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తులు శ్రీస్వామి వారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మద్ది స్వామి తమ కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తులు కొలుస్తారు. ఆలయ అర్చకులచే అన్నప్రాసనలు, వాహన పూజలు చేయించుకున్నారు. మద్యాహ్నం వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణ 1,20,643 రూపాయి లు సమకూరినట్లు దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. సుమారు 1200 మంది భక్తులకు స్వామి వారి నిత్యాన్నదాన సత్రం లో అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయం వద్ద బొర్రంపాలెం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది వైద్య సేవలు అందించారు. శ్రీ స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలక్కుండా దేవస్థానం పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో కొండలరావు తెలిపారు.

## ఎక్సైజ్ అధికారుల చే 319 కేజీల గంజాయి సీజ్

భద్రాచలం, సెప్టెంబర్ 24 (వాయిస్ టు డే ) . భద్రాచలం పట్టణంలో ఐదు వేర్వేరు ఘటనల్లో సుమారు 319 కేజీల ఎండు గంజాయి నీ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. ఈ ఘటనలో రెండు కార్లు, ఒక బైక్, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఒక మహిళ తో సహా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు నుండి హైదరాబాద్ కు తరలిస్తుండగా ముందస్తు సమాచారం తో అధికారులు పట్టుకున్నారు. సీజ్ చేసిన ఎండు గంజాయి విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుందనీ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి తెలిపారు.



# ప్రతి పురుషుడు విజయం వెనక మహిళ కృషి





### మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

### ప్రతీ మహిళను కోటీశ్వరురాలిని చేయడమే సీఎం లక్ష్యం

### క్యాంటీన్ ప్రారంభోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: మహిళలు స్వశక్తితో నిర్వహిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్లతో ఆర్థికాభివృద్ధిని సాధించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి తహశీల్దార్ కార్యాలయం పక్కన డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి స్నేహ క్యాంటీన్ ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రతి పురుషుడు సాధించే విజయం వెనక మహిళ కృషి ఎంతో ఉంటుందని అన్నారు. ఒకప్పుడు మహిళలు ఇంటి వరకే పరిమితమయ్యే వారని కానీ నేడు మహిళలు స్వశక్తితో వివిధ రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ భారాన్ని కూడా మహిళలు మోస్తున్నారని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మహిళలు ఏర్పాటు చేసుకొని అందరికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని, ఇందుకు ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేసిన మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉద్దేశం ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేయడమేనని తెలిపారు. మహిళా క్యాంటీన్ నుండి ఆహారము, ఆహార పదార్థాలను తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించినట్లు తెలిపారు. అధికారులకు, స్థానికులకు ఈ క్యాంటీన్ ద్వారా నాణ్యమైన ఆహారం, ఆహార ఉత్పత్తులను అందించి మంచి పేరును సాధించాలన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. క్యాంటీన్ విజయవంతంగా ముందుకు సాగాలని, భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. క్వాలిటీ, నాణ్యత ప్రమాణాలను పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్ కూడా ఇక్కడి నుంచి ఆర్డర్ తీసుకొని వెళ్లే స్థాయికి ఎదగాలని అన్నారు. క్యాంటీన్ వెనుక భాగంలో కిచెన్ వాడకం కోసం కొంత ప్రాంతాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య మొక్కలు నాటారు. హసన్ పర్తి టిటిడిసి లోని శిక్షణ కేంద్రం భవనంలో ఆరోగ్యమేళాను ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అందిస్తున్న వైద్య సేవలను గురించి అక్కడి వైద్యులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛతాహి సేవ -2024 పక్షోత్సవాలలో భాగంగా హసన్పర్తి మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన పారిశుధ్య కార్మికులను ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో నాగ పద్మజ, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, స్థానిక తహసిల్దార్ చల్లా ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్, ఇతర అధికారులు, మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.



## యాదాద్రిలో నిత్య కళ్యాణం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి సన్నిధిలో వైభవంగా నిత్య కళ్యాణం జరిగింది. వేదపండితులు అర్చకులు స్వామివారికి మాంగళ్య ధారణ మహోత్సవం వైభవంగా చేశారు.వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చారు.. ఓం నమో లక్ష్మీ నారాయణ నమః అంటూ నామస్మరణ చేస్తూ భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా దినోత్సవ వేడుకలు




వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవం (ఎన్ ఎస్ ఎస్ డే) వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ సందర్బంగా కళాశాల ఫిన్సిపాల్ పి. మంజుల మాట్లాడుతూ విధ్యార్థులు అందరు. జాతీయ సేవా పథకం ఉపయో గించుకోని మంచి క్రమశిక్షణ, సమయ పాలన, మరియు వేశాభివృద్దిలో మీ వంతుగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఎన్ ఎస్ ఎస్ నిర్వాహక అధికారి పి రాంబాబు మాట్లాడుతూ.. విధ్యార్థులకు ఎన్ ఎస్ ఎస్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు NSS ఎన్ ఎస్ ఎస్ లో పథకంలో పాల్గొనడం ద్వారా వ్యక్తిత్వ వికాసం మంచి స్వభావం మెరుగు పడుతుందని విద్యార్థులు ఏ సమస్య ఎదురైన మంచిగా పరిష్కరించుకునే నాయకత్వ లక్షణాలు ఏర్పడుతాయాని విధ్యార్థులు దేశాబివృద్ధి కోసం సామాజిక సేవ చేయాలని మరియు విద్యార్థుల చేత ఎన్ ఎస్ ఎస్ ప్రతిజ్ఞ మరియు స్వచ్ఛత హై సేవా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి మంజుల,అధ్యాపకులు అసహెల్, రాజు, కృష్ణ, రమేష్, హైమావతి, సుబ్బ లక్ష్మి,రజిత,నాగలక్ష్మి,నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విఆర్ఎ.లను ప్రభుత్వం ఆదుకోవాలని వినతి



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖయ్యాంకు వి ఆర్ ఎస్ లు వారసత్వ ఉద్యోగాల ను ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వి ఆర్ ఎలను సర్దుబాటు చేయుటకు ఇచ్చిన ప్రభుత్వ ఆదేశం నెం: 81 ,85,98 వలన ప్రమోషన్ పొంది 55 నుండి 61 వయస్సు మధ్య గల వృద్ద వి ఆర్ ఎ ల కుటుంబాలు తెలంగాణ రాష్ట్రం లో దాదాపు గా 2500 దళిత కుటుంబలు రోడ్డున పడ్డాయి , తక్కువ సర్వీస్ చేసి ,ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే పదవి విరమణ పొందుతూ ఉన్న ఒక్క ఆర్థిక వనరు కొలిపోయి కుటుంబ పోషణ భారం అయ్యి తినడానికి తిండి లేక రోడ్డున పడ్డే పరిసితి ఏర్పడింది ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 600 మంది రిటర్మెంట్ అయ్యారు ఇంకా ఇతర సమస్యల తో కూడా బాధ పడుతున్నాం కావున మీరు మా యందు మానవీయ కోణంలో ఆలోచించి, మేము 100 ల సంవత్సరాలు గా గ్రామాల్లో చేస్తున్న వేట్టి చాకిరిని గుర్తించి గత ప్రభుత్వం లో జరిగిన అన్యాయన్నీ రెవెన్యూ శాఖ మంత్రి తో ఈ నెల 29 వ తేదీన జరిగే సమావేశంలో మా సమస్య గురించి వివరించి ప్రజా ప్రభుత్వం దృష్టి కి తీసుకవెళ్లి తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటర్మెంట్ అవుతు రోడ్డున పడుతున్న 55 నుండి 61 వయస్సు మధ్య గల పూర్వ వి ఆర్ ఎ లను 2500 ల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా చేసి మా దళిత కుటుంబలకు న్యాయం జరిగే విధంగా చూడాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి వెంకటేష్,బెక్కం రాకేష్ పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే చంద్రబాబు లక్ష్యం

### చెప్పిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తాం

### ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



అనంత పురం సెప్టెంబర్ 24 వాయిస్ టుడే : శింగనమల మండలం లోలూరు గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వంలో అర్హులైన పేదలకు అన్ని పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. ఐ.సి.డి.యస్. ఆధ్వర్యంలో గర్భవతులకు శ్రీమంతము,పిల్లల అన్నప్రాసా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. వంద రోజుల్లో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. 3000 పెన్షన్లు 4000 రూపాయల కు పెంచి వృద్ధులకు, వితంతువులకు ప్రతినెల ఒకటో తేదీన ఇంటికెళ్లి పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. దీపావళికి మహిళలకు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయడం జరిగింది అన్నారు. నిరుద్యోగుల కోసం ఉపాధి అవకాశాలు తీసుకురావడానికి రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో పరిశ్రమలు తీసుకొస్తున్నారు అన్నారు. చెప్పిన హామీలను కూటమి ప్రభుత్వం కచ్చితంగా నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి మేలు చేకూరలేదని, రాష్ట్రంలో ఒక పరిశ్రమ కూడా తీసుకురాలేదు అన్నారు. అనంతపురం జిల్లాకు హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులు నింపడం జరుగుతుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దాతరపల్లి గ్రామంలో క్రిస్టల్ కంపెనీ

### సదానంద్ సీడ్ పత్తి పైన రైతు ప్రదర్శన క్షేత్రం

వాయిస్ టుడే సెప్టెంబర్ 24( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా దాతరపల్లి గ్రామం లో క్రిస్టల్ కంపెనీ సదానంద్ సీడ్ పత్తి పైన రైతు ప్రదర్శన క్షేత్రం జరిగింది ఈ మీటింగ్ లొ క్రిస్టల్ కంపెనీ ప్రతినిధి శ్రవీన్ కుమార్ (టీబీఎం) మరియు బైరామ్ రమేష్ పాల్గొని సదానంద్ సీడ్ పత్తి యొక్క దిగుబడిని మరియు ముఖ్య లక్షణాలను రైతులకు వివరించడం జరిగింది ఈ మీటింగ్ కి గజ్వేల్ నుండి డీలర్స్ హాజరైయి రైతులకు సదానంద్ సీడ్ పత్తి యొక్క ప్రయోజనాలు మరియు దిగుబడి విషయాలను రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ మీటింగ్ లొ గోలి సంతోష్ కుమార్,(వెంకటేశ్వరా రైతు సేవ కేంద్రం) నాతని కాంతారావు ( శ్రీ సాయి పర్టిలైజర్) ఇల్లందుల అయ్యప్ప శ్రీనివాస్ ( అయ్యప్ప ట్రేడర్స్ ) సుధాకర్ (సాగర్ పర్టిలైజర్) బలి శ్రీనివాస్ (హునామాన్ పర్టిలైజర్ గణేష్ పల్లి ) మరియు సబ్ డీలర్స్ మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల రైతులు అధిక మొత్తము లొ ఈ యొక్క రైతు ప్రదర్శన క్షేత్రంలో లొ పాల్గొన్నారు.



## ఏపీ హెూమ్ మంత్రిని కలిసిన వల్లూరి పల్లి వంశీ

భద్రాచలం, సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి వంగలపూడి అనితను తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. పాయకరావుపేట లోని ఆమె నివాసంలో మంగళవారం కలిసి శాలువాతో సత్కరించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తూము రామిరెడ్డి పాల్గొన్నారు.




## సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా భాధ్యతగా విధులు నిర్వర్తించాలి

### లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరగకుండా నిత్యం పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.నేర విచారణలో జాప్యం జరగకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలని సూచించారు.సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.అదే సమయంలో పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై రమణారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## కేబుల్ రెడ్డి హీరో సుహాస్‌ని కలిసిన చైర్పర్సన్

### కేబుల్ నెట్వర్క్ వారు పడే ఇబ్బందులు కేబుల్ రెడ్డి మూవీ



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 24: చుంచుపల్లి మండలం రుద్రంపూర్ లో గత వారం రోజులుగా కేబుల్ రెడ్డి మూవీ షూటింగ్ నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మిని మూవీ టీం లంచ్ కు ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా కేబుల్ రెడ్డి హీరో సుహాసి ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి ఇంకా ఎన్నో సినిమాలలో నటించాలని వారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా కేబుల్ రెడ్డి హీరో డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ డిష్ టీవీలు ఎక్కువగా అయ్యాయని కేబుల్ నెట్వర్క్ అంతరించిపోతున్నందున ఒక మధ్యతరగతి కేబుల్ నెట్వర్క్ ఓనర్ పడే కష్టాలు ఎలా ఉంటాయో తెలియజేస్తూ సినిమాను అందరూ కుటుంబ సమేతంగా చూసే విధంగా రూపొందిస్తున్నామని వారు అన్నారు. ఈ కేబుల్ రెడ్డి మూవీలో హీరోగా సుహాస్ నటించగా హీరోయిన్గా శాలిని నటించారు . డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రొడ్యూసర్ గా బాలు వాళ్ల ఫణి ఆచార్య చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ కేబుల్ రెడ్డి సినిమా ప్రతి ఒక కుటుంబాన్ని ఆకర్షిస్తుందని నిజజీవితంలో కేబుల్ ఆపరేటర్లు పడే బాధలు కంటికి కనిపించేలా చిత్రం నిర్మిస్తున్నారని వారన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 25 సెప్టెంబరు 2024




## నేరాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవు

### హనుమకొండ ఏసిపి కె.దేవేందర్ రెడ్డి

వాయిస్ టుడే, హనుమకొండ: వరంగల్ నగరంలో నేరాలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తప్పవని.. నిందితులు ఎంత వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని.. హనుమకొండ ఏసీపీ కే.దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండలోని దీన్ దయాల్ నగర్ కాలనీలో హనుమకొండ మరియు కే.యు ఇన్స్పెక్టర్ల లతో కలసి సైబర్ క్రైమ్, మైనర్ బాలురు వాహనాలు నడపటం, నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు, డ్రగ్స్, గంజాయి ఇతర నేరాలు జరుగుతున్నాయా అని విచారించి ఎవరైనా అనుమానితులు గా కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చని కాలనీవాసులకు అవగాహన కల్పించి, పత్రాలు లేని వాహనాలు ఉండగా వాటిని సీజ్ చేశారు. అనంతరం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎవరైనా అనుమానం కలగే విధంగా ఉన్నట్లు గుర్తించినట్లయితే కార్యక్రమం ముఖ్యఉద్దేశం అని ఏసిపి అన్నారు. 15 టూ వీలర్స్, 2 ఆటోలు పోలీసులు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్పెక్టర్ వై.సతీష్, యూనివర్సిటీ ఇన్స్పెక్టర్ సంజీవ్ మరియు 10మంది సబ్ ఇన్స్పెక్టర్లు, 60 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పనుల్లో జాప్యం.. రాకపోకలు కష్టం..!

చిన్నగూడూరు (మరిపెడ): మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ప్రవహించి పంటలు, రహదారులు దెబ్బతిన్నాయి. చిన్నగూడూరు – ఉగ్గంపల్లి మధ్య ఆకేరువాగు వంతెన ముందు రహదారి కోతకు గురైంది. ప్రస్తుతానికి మట్టి పోసి తాత్కాలిక మరమ్మతులతో రవాణా సౌకర్యం కల్పించారు. జయ్యారం నుంచి కందికొండ, సూధనపల్లి మీదుగా వెళ్లే రహదారిలో రామసముద్రం చెరువు ఉప్పొంగి రహదారి రెండు చోట్ల కోతకు గురై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దెబ్బతిన్న రహదారులను మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రునాయక్ పరిశీలించి త్వరితగతిన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 24 రోజులు దాటుతున్న పునరుద్ధరణ పనుల్లో వేగం కొరవడంది. రాకపోకల్లో ఇబ్బందులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాత్కాలిక మరమ్మతు పనులు ఎమ్మెల్యే రామచంద్రునాయక్ చొరవతో చేపడుతున్నట్లు స్థానిక నేతలు తెలపారు.

మంగోళిగూడెం, మన్నెగూడెం గ్రామాల విద్యార్థులు జయ్యారం పాఠశాలకు వెళ్లేందుకు రామసముద్రం చెరువుకట్టపై ఉన్న రహదారి మీదుగా వెళ్లాలి. వరద ఉద్ధృతికి రహదారి కొట్టుకపోగా పునరుద్ధరణ పనుల్లో జాప్యం నెలకొంది. దీంతో రోజూ విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామాల నుంచి దెబ్బతిన్న రహదారి వరకు ఆటోల్లో వచ్చి నీళ్ల గుంతల నుంచి ప్రమాదకరంగా వెళ్తున్నారు. రహదారి పూర్తి సాయి నిర్మాణానికి అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపించామని ఇరిగేషన్ డీఈ పొట్టయ్య 'న్యూస్‌టుడే'కు తెలిపారు.




## పేదల ఇళ్లు కూల్చొద్దు

### తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ నాయకుల నిరసన

మహబూబాబాద్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో రెండు దశాబ్దాల కిందట ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని తలారి వెంకటేశ్వర్లు కాలనీ ఏర్పాటైందని అప్పటి నుంచి అక్కడే నివసిస్తున్న నిరుపేదల ఇళ్లను కూల్చొద్దంటూ మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సీపీఐ పురపాలక సంఘం ఫ్లోర్‌లీడర్ బి.అజయసారథి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో ఆ కాలనీకి చెందిన మద్దినేని నర్సమ్మ ఇల్లు కూలిపోయిందన్నారు. ఆ ఇంటిని పునర్నిర్మాణం చేసుకుంటుండగా రెవెన్యూ, పురపాలక అధికారులు కూలగొట్టారన్నారు. దాసరి నాగభూషణ్‌రావు కాలనీలో పేదలు నివసిస్తుంటే పెద్దల భవంతులను వదలి వరద కాలువను కాలనీకి మళ్లించి వారికి నోటీసులు పంపిస్తున్నారని ఆరోపించారు. తహసీల్దార్ భగవాన్‌రెడ్డికి వినతి పత్రం అందించారు.

## 18 తులాల బంగారు ఆభరణాలు మాయం

కరీంనగర్: ఇంట్లోని రూ.3.50 లక్షలు అలాగే ఉన్నా.. 18 తులాల బంగారు ఆభరణాలు మాత్రం అపహరణకు గురైన ఘటన మిస్టరీగా మారింది. కరీంనగర్ రెండో ఠాణా పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని ప్రగతినగర్‌లో నివాసం ఉంటున్న పిట్టల ప్రశాంత్ గ్రానేట్ క్వారీ సంస్థ కొనసాగిస్తున్నారు. అతడు మంగళవారం క్వారీ వద్దకు వెళ్లగా ఆయన భార్య లహరీ మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లింది. ఇంటికి వచ్చి తాళం తీసి లోనికి వెళ్లగా మరోవైపు ఉన్న తలుపులు తెరచి ఉన్నాయి. అనుమానంతో బీరువాలో చూడగా 18 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. బీరువాలో మరోవైపున రూ.3.50 లక్షల నగదు భద్రంగానే ఉంది. ఈ మేరకు సమాచారం అందుకున్న నగర ఏసీపీ నరేందర్, రెండో ఠాణా సీఐ విజయ్‌కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.



# ఇది మాటల ప్రభుత్వం కాదు – చేతల ప్రభుత్వం





**అర్హులకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తాం..**

**నాడు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు**

**డిజిటల్ హెల్త్ కార్డు, రేషన్ కార్డుల పంపిణికి రంగం సిద్ధం**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతిమాట, ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేట 47వ డివిజన్ బాలాజీ నగర్, భవాని నగర్ లలో 40లక్షల రూపాయలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ లలో ప్రతి వార్డులలో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ ల నిర్మాణం పనులు చెప్పాడుతామని ఎమ్మెల్యే తెలిపారు. మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు అమలుచేస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని.. మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో

అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు ఎమ్మెల్యే నాయిని. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్ని గుర్తు చేశారు.

**కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణి...**

కాజీపేట 47వ డివిజన్ అభివృద్ధి పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగరావు తో కలిసి కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కులను స్థానిక డివిజన్ కీ చెందిన బద్వాత్ చిన్న, ఎడ్ల రామకృష్ణ, షేక్ ఆఫ్జల్ పాషా లకు రూ.3 లక్షల348ల విలువ గల చెక్కులను 3మంది లబ్ధిదారులకు అందించారు. రానున్న రోజుల్లో కళ్యాణ లక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వచ్చి అందజేయడం జరుగతుందని తెలిపారు.

**జూబ్లీ మార్కెట్ సందర్శన..**

కాజీపేట పరిధిలోని జూబ్లీ మార్కెట్ పరిసర ప్రాంతాలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ తో కలిసి సందర్శించారు. మార్కెట్ ఆవరణ సువిషాలంగా ఉన్నప్పటికీ చిరు వ్యాపారాలు రహదారి వెంట దుకాణాలను ఏర్పాటు చేయడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని కాబట్టి వెంటనే సమస్య పరిసలష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రేస్ పార్టీ నాయకులు అంకూస్, పసునూరి మనోహర్, సిరిల్ లారెన్స్, ఆజ్గర్, మానస, దువ్వ వీరేష్, ఇప్ప శ్రీకాంత్, రమేష్, పోగుల శ్రీనివాస్, కాజీపేట తహసీల్దార్ బావ్ సింగ్, కాంగ్రేస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో సబ్ ఆర్సీవో కార్యాలయం ఏర్పాటు



ములుగు: గిరిజన రీజినల్ కో–ఆర్డినేటర్ కార్యాలయం మహబూబాబాద్‌లోనే ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా ములుగులో సబ్ రీజినల్ కో–ఆర్డినేటర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని మంగళవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. మహబూబాబాద్‌లోని ఆర్‌సీవో కార్యాలయాన్ని తరలిస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు నమ్మొద్దని సూచించారు. ములుగులో ఏర్పాటు చేయనున్న సబ్ ఆర్సీవో కార్యాలయంతో భూపాలపల్లి జిల్లాతో పాటు ములుగు ప్రజలకు ఉపయోగపడుతుందని తెలిపారు. అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులను అందుబాటులో ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. ములుగు, మహబూబాబాద్ జిల్లాలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారు.

## బ్యాంకు ఖాతాల నుంచి రూ.20 లక్షలు మాయం

### కేసును ఛేదించిన కరీంనగర్ సైబర్ క్రైం పోలీసులు

కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే: నమ్మకంగా మెదిలి బ్యాంకు ఖాతాల నుంచి రూ.20 లక్షలు కాజేసిన ఘటన ఇది. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో కథనం ప్రకారం.. కరీంనగర్‌లోని నీటిపారుదల శాఖలో ఎం.డి.సమీయుద్దీన్ పర్యవేక్షణాధికారిగా పని చేసి 2013లో ఉద్యోగ విరమణ పొందారు. అతడు అవివాహితుడు. సమీయుద్దీన్ ఇద్దరు చెల్లెళ్లకూ వివాహం కాలేదు. ఉద్యోగ విరమణ చేసిన తరువాత వచ్చిన కొంతడబ్బును ఓ బ్యాంకు ఖాతాలో, మరికొంత నగదును తన సోదరి సబీహా సుల్తానా బ్యాంకు ఖాతాలో జమ చేశారు. సమీయుద్దీన్ పని చేస్తున్న నీటిపారుదల శాఖలోనే జహంగీర్ జూనియర్ అసిస్టెంట్గా పని చేసేవారు. ఈ క్రమంలో జహంగీర్, సమీయుద్దీన్ కుటుంబాల మధ్య పరిచయం ఏర్పడింది. సమీయుద్దీన్ 2022లో మృతి చెందారు. అతడి బ్యాంకు ఖాతా, తన సోదరి సబీహా సుల్తానా బ్యాంకు ఖాతాల వివరాలు జహంగీర్ తెలుసుకున్నాడు. మూడు నెలల కింద కరీంనగర్‌లో జిమ్ నిర్వాహకుడైన మహ్మద్ ఆసిఫ్ పాషాకు విషయం తెలిపి అతడితో చేతులు కలిపాడు. సమీయుద్దీన్ వినియోగించిన చరవాణి నంబర్‌ను ఆసిఫ్ పాషా రద్దు చేయించి తన పేరు మీదకు మార్చుకున్నాడు. సాంకేతిక పరిజ్ఞానంతో సమీయుద్దీన్, సబీహా సుల్తానా బ్యాంకు ఖాతాల్లో ఎంత నగదు ఉందో తెలుసుకున్నారు. సబీహా సుల్తానా బ్యాంక్ ఖాతాలో నిల్వ ఉన్న రూ.20,18,557 నగదు ఉన్నట్లు గుర్తించారు. అవసరాల మేరకు యూపీఐ ద్వారా విడుతల వారీగా రూ.20 లక్షల మేర మళ్లించుకున్నారు. నెల కింద సబీహా సుల్తానా బ్యాంకు వెళ్లి రూ.లక్ష డ్రా చేసుకున్నారు. మిగతా నిల్వ ఉన్న నగదుపై విచారించగా ఖాతాలో కేవలం రూ.4 లక్షలు ఉన్నట్లు తెలిసింది. దీంతో ఆమె కరీంనగర్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఏసీపీ నరసింహారెడ్డి కేసు దర్యాప్తు చేపట్టారు.

# రాష్ట్రంలోని ప్రతి గ్రామం ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి: మంత్రి కందుల దుర్గేష్

**అభివృద్ధి, సంక్షేమం బాటలో 100 రోజుల పాలన**

**అభివృద్ధి పథంలో నిడదవోలు నియోజకవర్గం**

**త్వరలోనే టిడ్కో ఇళ్లకు మోక్షం**

**2047 నాటికి ఆంధ్రప్రదేశ్ స్వర్ణమయం**

**స్వర్ణాంధ్ర 2047 పోస్టర్ ఆవిష్కరణ**




పెరవలి, సెప్టెంబర్ 24 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కూటమి ప్రభుత్వ పాలన 100 రోజుల పూర్తయిన సందర్భంగా మంగళవారం పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో ఏర్పాటు చేసిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. పలువురి నుండి అర్జీలు స్వీకరించారు. స్వర్ణాంధ్ర 2047 పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు. అంతకుముందు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "ఇది మంచి ప్రభుత్వం" అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజావేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనేది ప్రజల మనసుల్లో నుండి వచ్చిన మాట అన్నారు. కూటమి ప్రభుత్వం మంచి చేస్తుందని ప్రజలు నమ్మారన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ పనితీరుపై ప్రజల సంతృప్తి స్థాయిని తెలుసుకొని, వారి ప్రజామోదం తర్వాత ఇంటింటిపై ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికిస్తున్నామన్నారు. గత ఐదేళ్లలో ఇబ్బందులకు గురైన వివిధ వర్గాలు ముఖ్యంగా రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, చిన్నారులు వీళ్లందరిని అభివృద్ధిలోకి తీసుకురావాలన్న ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు.

**అభివృద్ధి పథంలో నిడదవోలు నియోజకవర్గం..**

నిడదవోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎన్ఆర్ఈజీఎస్ క్రింద ఇప్పటికే 12 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు. అందులో భాగంగా కాకరపర్రు గ్రామంలో రెండు రోడ్లు వేశామన్నారు. మరో 2,3 నెలల్లో మేజర్ డ్రెయిన్లు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్ తో మాట్లాడి రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో అనూహ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

**స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఏ 2047..**

2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణమయం కావాలని మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు. అన్నింట్లో రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్ది అగ్రగామిగా నిలబెడతామన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమ్మిళితం చేసి 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు దీక్షా కంకణులమై ఉన్నామన్నారు. స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తామన్నారు.

16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగుల జీవితాల్లో సంతోషం నింపామన్నారు. గత ప్రభుత్వం డీఎస్సీ పేరిట నిరుద్యోగులను దగా చేసిందన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్, త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం హామీలు అమలు చేస్తామన్నారు.

**త్వరలోనే టిడ్కో ఇళ్లకు మోక్షం..**

రాబోయే రోజుల్లో ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. నాడు ఎంపిక చేసిన టిడ్కో లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం కాలయాపన చేసిందన్నారు. కేవలం ఇళ్లకు రంగులు మార్చుకున్నారే తప్ప వాటిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దీని కారణంగా బ్యాంకుల్లో లోన్లు తెచ్చి టిడ్కో ఇళ్లు తీసుకున్న వారికి అప్పులు తడిసి మోపెడవుతున్నాయన్నారు. ఈరోజుకు కూడా వారంతా అద్దె ఇళ్లలో కాలం గడిపే పరిస్థితికి గత ప్రభుత్వం కారణమైందన్నారు. త్వరలోనే టిడ్కో ఇళ్లకు మోక్షం లభిస్తుందని, లబ్ధిదారులుగా ఉన్న వారికి ఇళ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.గత ప్రభుత్వం ఐదేళ్లలో అవలంభించిన తీరు వల్ల చాలా సమస్యలు పేరుకుపోయాయన్నారు వాటన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. 100 రోజుల్లో ఇన్ని కార్యక్రమాలు చేయగలిగామంటే దానికి రాజకీయ చిత్తశుద్ధే కారణమన్నారు. అధోగతి పాలైన రాష్ట్రాన్ని పట్టాలెక్కించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు.